بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR
Qadian

సంపుటి: 11 www.akhbarbadr.in సంచిక: 18

సంపాదకులు: హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్,
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

بَلٰی٭ مَنۡ اَسۡلَمَ وَجۡہَہٗ لِلّٰہِ وَھُوَ مُحۡسِنٌ فَلَہٗۤ اَجۡرُہٗ عِنۡدَ رَبِّہٖ ۪ وَلَا خَوۡفٌ عَلَیۡہِمۡ وَلَا ھُمۡ یَحۡزَنُوۡنَ ﴿۱۱۳﴾

కాదు, కాదు, వాస్తవమేమనగా, తనకు తాను అల్లాహ్‌కు సమర్పించుకొను వాడు, మేలుచేయు వాడైనచో అతని ప్రతిఫలము అతని ప్రభువు వద్ద నున్నది. వారిని భయము దరిచేరదు. వారు శోకించరు.

(బఖరహ్: 113)

قُلۡ اِنَّ صَلَاتِیۡ وَنُسُکِیۡ وَمَحۡیَایَ وَمَمَاتِیۡ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ ﴿۱۶۳﴾ (سُوۡرَۃُ الۡاَنۡعَام:163)

నీవు ఇట్లనుము!. నా ఆరాధన, నా బలిధానములు, నా జీవితము, నా మరణము సర్వ లోక ప్రభువైన అల్లాహ్ కొరకే.

لَا شَرِیۡکَ لَہٗ ۚ وَبِذٰلِکَ اُمِرۡتُ وَاَنَا اَوَّلُ الۡمُسۡلِمِیۡنَ ﴿۱۶۴﴾ (سُوۡرَۃُ الۡاَنۡعَام:164)

అతని భాగస్వామి ఎవడూ లేడు. నాకు అజ్ఞాపించబడినది ఇదే. నేను ముస్లింలలో అందరి కంటే ప్రథముడను. (అల్ - అన్ఆమ్ : 163-164)

తేది: 30 - ఏప్రిల్ 2026 క్రీ, శ. 30 - షహాదత్ 1405 హి, శ. 12 - జుల్ ఖాయిదా 1447 హి,ఖ.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

# సహబా (రజి)ల అసాధారణమైన జీవిత అంకిత స్ఫూర్తి.

عَنۡ جَابِرِ بۡنِ عَبۡدِ اللّٰہِ یَقُوۡلُ لَقِیَنِیۡ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ فَقَالَ لِیۡ یَا جَابِرُ مَا لِیۡ اَرَاکَ مُنۡکَسِرًا قُلۡتُ یَا رَسُوۡلَ اللّٰہِ اُسۡتُشۡہِدَ اَبِیۡ وَتَرَکَ عِیَالًا وَدَیۡنًا قَالَ اَلَا اُبَشِّرُکَ بِمَا لَقِیَ اللّٰہُ بِہٖ اَبَاکَ قَالَ بَلٰی یَا رَسُوۡلَ اللّٰہِ قَالَ مَا کَلَّمَ اللّٰہُ اَحَدًا قَطُّ اِلَّا مِنۡ وَّرَآءِ حِجَابِہٖ وَاَحۡیَا اَبَاکَ فَکَلَّمَہٗ کِفَاحًا وَقَالَ یَا عَبۡدِیۡ تَمَنَّ عَلَیَّ اُعۡطِیۡکَ قَالَ یَا رَبِّ تُحۡیِیۡنِیۡ فَاُقۡتَلَ فِیۡکَ ثَانِیَۃً قَالَ الرَّبُّ تَبَارَکَ وَتَعَالٰی اِنَّہٗ قَدۡ سَبَقَ مِنِّیۡ اَنَّہُمۡ لَا یَرۡجِعُوۡنَ قَالَ وَاُنۡزِلَتۡ ھٰذِہِ الۡاٰیَۃُ وَلَا تَحۡسَبَنَّ الَّذِیۡنَ قُتِلُوۡا فِیۡ سَبِیۡلِ اللّٰہِ اَمۡوَاتًا الۡاٰیَۃَ۔ (ترمذی جلد دوم کتاب التفسیر)

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. నా తండ్రి వీరమరణం పొందిన తరువాత ఒకసారి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసాను. హుజూర్ (స) ఇలా ప్రశ్నించారు. ఓ జాబిర్! నీవు ఏ ఎందుకు ఇలా వెన్ను విరిగిన వారి వలే కూర్చున్నావు?. అందుకు నేను " ఓ రసూలుల్లాహ్! నా తండ్రి వీర మరణం పొందారు. వారు తమ సంతానాన్ని, అప్పును వదిలి వెళ్ళారు. " అని సమాధానం ఇచ్చాను. హుజూర్ (స) ఇలా అన్నారు. అల్లాహ్ తాలా నీ తండ్రిని ఏ స్థితిలో కలిసాడో నేను నీకు అట్టి శుభవార్తను తెల్ప కూడదా?. అందుకు నేను " హుజూర్ తెల్పండి !" అని విన్నవించుకున్నాను. హుజూర్ (స) ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా నేటి వరకు అందరితో పరదా వెనుక నుండియే మాట్లాడినాడు. కాని అతడు మీ తండ్రిని సజీవ పరిచాడు, ఆపై ఎదురెదురుగా నిలబడి మాట్లాడినాడు. ఇలా అన్నాడు. ఓ నా దాసుడా! ఏదేని కోరికను గూర్చి నన్ను అడుగుము. నేను నెరవేర్చుతాను. అందుకు నీ తండ్రి ఓ అల్లాహ్! నన్ను భూలోకానికి పంపుము. నేను మరల నీ మార్గంలో వీరమరణం పొందుతాను అని విన్నవించుకున్నాడు. అప్పుడు అల్లాహ్ తాలా ఇలా అన్నాడు. నా సృష్టి ధర్మం ప్రకారం మృతి చెందిన ప్రజలు మరల భూలోకానికి పంపబడరు.

(తిర్మిజి, సంపుటి 2, కితాబు తఫ్సీర్)

## దైవ మార్గంలో జీవితాన్ని అంకితం చేయడానికి ఒకవేళ మరణించిన తరువాత మరల సజీవపర్చినా, మరల మృతి చెందినా, మరల సజీవపర్చినా ప్రతిసారి నా ఈ ఆకాంక్ష అట్టి అభిరుచితో పెరుగూతూనే ఉంటుంది.

(ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: మానవుని ప్రధాన కర్తవ్యమేమనగా అతడు దైవ మార్గంలో తన జీవితాన్ని అంకితం చేయాలి. ఫలాన ఆర్యుడు తన జీవితాన్ని ఆర్య సమాజానికి అంకితం చేశాడని, ఫలాన ఫాద్రి తన జీవితాన్ని క్రైస్తవానికి అంకితం చేశాడని కొన్ని పత్రికలలో నేను చదివాను. అయితే ముసల్మానులు, ఇస్లాం సేవలో మరియు దైవ మార్గంలో తమ జీవితాలను ఎందుకు అంకితం చేయడం లేదు? అని నాకు చాలా ఆశ్చర్యమేస్తున్నది. దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన కాలాన్ని చూసినచో , ఇస్లాంను సజీవపర్చడం కోసం తమ జీవితాలను ఎలా అంకితం చేశారో స్పష్టముగా తెలుస్తుంది. ఇది నష్టాన్ని కల్గించే ఆంశం కాదని గుర్తుంచుకోండి. నిజం చెప్పలాంటే అంచనాలకు మించిన లాభదాయకమైన వ్యాపారం ఇది. అల్లాహ్ కొరకు, అతని ధర్మం కొరకు, తమ జీవితాలను అంకితం చేయునట్టి ఈ ఆంశంను గూర్చి మరియు ఈ వ్యాపార ప్రయోజనాలు, లాభాలను గూర్చి బహుశ ముసల్మానులకు తెలిసినచో ఎంత బాగుండేది?. జీవిత సమర్పితులు తమ జీవితాన్ని కోల్పోతారా?. అలా ఎన్నడు కాదు!. ఫలహు అజ్‌రుహు ఇన్‌ద రబ్బిహీ వలా ఖౌఫున్ అలైహిం వలా హుం యఅజనూన్. అనగా దైవం కొరకు జీవితాన్ని అర్పించువారికి ప్రతిఫలంను వారి అల్లాహ్‌యే స్వయముగా అనుగ్రహించును. ఈ జీవిత సమర్పితం అన్ని రకాల బాధలు, దు:ఖాల నుండి మోక్షాన్ని, విముక్తిని ప్రసాదిస్తుంది........ నేను స్వయముగా ఈ మార్గపు అనుభవాన్ని కల్గియున్నాను. నేను కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం, ఆధరణతో అట్టి (మోక్షపు) అభిరుచిని, ఆనందాన్ని ఆస్వాదిస్తున్నాను.

(3వ పేజిలో చదవండి)

## త్యాగాలు చేయుటకు భయపడు వ్యక్తి, దేవుడు నిర్ధేశించిన బాధ్యతలను నెరవేర్చుటలో నిర్లక్ష్యం వహించే వ్యక్తి ఎన్నడు విజయాన్ని సాధించలేడు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు బఖర అధ్యాయపు 154వ సూక్తి **యా అయ్యుహల్లజీన ఆమనూ ఇస్తయీనూ బిస్సబ్‌రి వస్సలాత్ ఇన్నల్లాహా మఅ స్సాబిరీన్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

నబర్ (సహనం) అనే పదానికి పైన పేర్కొనబడిన అర్థం దృష్ట్యా పై సూక్తి యొక్క భావం ఏమిటనగా, (1) ఓ విశ్వాసులారా! దైవ మార్గంలో మీకు కష్టాలు, దు:ఖాలు ఎదురైనప్పుడు మీరు వాటిని చూసి ఆందోళన చెందకండి!. మరియు వాటిని గూర్చి ఫిర్యాదులు చేయకండి!. (2) ఓ విశ్వాసులారా! దైవ సామిప్యతకు అడ్డుపడు వాటి నుండి మీరు ఎల్లప్పుడు దూరంగా ఉండుటకు ప్రయత్నించండి!. (3) ఓ విశ్వాసులారా! దైవ సామిప్యంను చేకూర్చునట్టి ఆదేశాలను మీకు ఇచ్చినచో వాటిని ఆచరించుటలో ఎలాంటి అలసత్వంను చూపకండి!. నిజానికి క్రమబద్ధముగా వాటిని ఆచరించండి!.

ఈ మూడు ఆంశాలు ఆధ్యాత్మిక అభివృద్ధి సాధనకు లాభదాయకమైనవి. మీరు ఆ ఆంశాలను దృష్టి యందుంచుకోండి!. ఒకవేళ మీరు ఇందుకు అనుగుణముగా ఆచరించినచో మీపై ఉన్నటు వంటి బాధ్యతను నెరవేర్చుటలో సఫలీకృతులగుదురు.

(3వ పేజిలో చదువుము)

### అహ్మదియ్య వార్తలు

నయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరే అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్య వంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక!

*(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

## సంపూర్ణ మార్గదర్శకత్వపు విశృత ప్రచార శుభప్రద సమయం మరియు జీవిత అంకితభావం.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఖుర్ఆన్ మజీద్ మరియు అహ్'దీస్‌ల ఆధారంగా మరియు అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించిన దైవవాణుల ఆధారముగా ఇలా తెలిపారు: మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రథమ అవతరణ మార్గదర్శకత్వంను పరిపూర్ణం చేయడం కోసం జరిగింది. కాని ప్రవక్త (స) గారి రెండవ పరోక్ష అవతరణ జుమా అధ్యాయణంలో పేర్కొన్నట్లుగా సంపూర్ణ మార్గదర్శకత్వంను విశృత స్థాయిలో ప్రచారం చేయడం కోసం జరుగనున్నదని నిశ్చయించబడింది. కావున, మనం ఉన్నటు వంటి మరియు ఇమాం మహ్ది మరియు మసీహ్ మౌవూద్ గారి ఈ నేటి కాలమే అట్టి శుభప్రదమైన సమయం..... అవునండి, నిజమే!. ఈ కాలం కోసం ఎదురు చూస్తూనే ముస్లిం సమాజానికి చెందిన రెండు పదుల సంఖ్యకు చెందిన దైవజనులు ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయారు.

ఇస్లాం ప్రారంభకాలంలో ఇస్లాం శత్రువులు ఖడ్గాలు, బాణాల ద్వారా ఇస్లాంపై దాడులు చేశారు. కాని నేటి కాలంలో రచనలు మరియు సామాజిక మాధ్యమాల ద్వార దాడులు చేస్తున్నారు. ఈ నూతన విధానాలతో కూడిన దాడుల నుండి ఇస్లాంను కాపాడుతూ, దీనిని ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయు, ఆధిక్యతను చేకూర్చు బాధ్యత ఇమాం మహ్ది అలైహిస్సలాం గారి జమాఅత్‌పై ఉన్నది. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో ఖడ్గపు జిహాద్ అంతరించిపోతుందని, ఆధారాలు, నిదర్శనాలు మరియు భక్తిపరవశమైన ప్రార్థనల వలనే ఇస్లాం యొక్క ఆధిక్యత సాధ్యమని మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎంతో స్పష్టముగా తెలియజేశారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆంశంను గూర్చి అనగా సభ్యులు ఇస్లాం ప్రచారం మరియు వ్యాప్తి కొరకు తమ జీవితాలను అంకితం చేయూలని జమాఅత్ సభ్యులకు హితోపదేశం చేయడమే కాకుండా వసియ్యత్ కూడ చేశారు. ఈ క్రమంలోనే హుజూర్ (అ) ఇలా తెలిపారు:

" నా జమాఅత్ సభ్యులకు వసియ్యత్ చేయడం మరియు ఈ విషయాన్ని వారి వరకు చేరవేయడంను నేను నా బాధ్యతగా భావిస్తాను.అదేమనగా, భవిష్యత్తులో ప్రతి ఒక్కరి ఆవకాశం గలదు. వారు ఈ విషయాన్ని వినాలనుకున్నను, వినకూడదను కున్నను. ఒకవేళ మోక్షాన్ని పొందాలనుకున్నచో, పవిత్రమైన జీవితాన్ని, శాశ్వితమైన జీవితాన్ని పొందాలనుకున్నచో అలాంటి వారు తమ జీవితాలను అల్లాహ్ మార్గంలో అంకితం చేయవలెను. ఆపై నా జీవితం, నా మరణం, నా త్యాగం, నా నమాజ్‌లు అన్నియు అల్లాహ్ కొరకే అనే స్థాయికి చేరుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. హజ్రత్ ఇబ్రాహీం వలే అస్లమ్‌తు లి రబ్బిల్ ఆలమీన్ అని వారి ఆత్మలు పలుకవలెను. మానవుడు దైవంలో లీనం కానంత వరకు, దైవంలో లీనమై మరణాన్ని పొందనంత వరకు అతడు ఒక క్రొత్త జీవితాన్ని పొందలేడు. కావున నాతో అనుబంధాన్ని పెనవేసుకునే మీరు, దైవమార్గంలో జీవితాన్ని అంకితం చేయడాన్నే నేను నా జీవిత పరమార్థముగా భావించుకోడాన్ని మీరు చూస్తున్నారు. ఇక మీరు మిమ్ములను పరిశీలించుకోని చూడండి!. నా ఈ సంకల్ప చర్యను తమకు ప్రీతికరమైనదిగా మీలో ఎంత మంది భావిస్తున్నారు? మరియు దైవ మార్గంలో తమ జీవితాలను అంకితం చేయడాన్ని గౌరవమని భావిస్తున్నారు?. "

**(అల్ హకమ్, సంపుటి 4, సంచిక 21, దివి: 31 ఆగష్టు 1900, పేజి 4)**

జమాఅత్ సభ్యులలో జీవితాన్ని అంకితం చేయు స్ఫూర్తి నింపడానికి, వారిని ఇస్లాం విజయ పోరాటంలో పాల్గొనేలా చేయడానికి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1906లో మదర్స అహ్మదియ్యకు శంకుస్థాపన చేశారు. ఆ సందర్భమును పురస్కరించుకోని హుజూర్ (అ) ఇలా తెలిపారు:

" ఈ మదర్సను ప్రారంభించడానికి గల మా ఉద్దేశమేమనగా, ధార్మికతకు ప్రాపంచికతపై ప్రాధాన్యత నివ్వడమే. ప్రాపంచిక విద్యను కూడ జోడించడంలోని ఆంతర్యమేమనగా, ఈ విద్య కూడ ధర్మంనకు సేవకునిలా పని చేయడమే. 12వ తరగతి లేదా బి.ఏలో ఉత్తీర్ణత సాధించిన తరువాత ప్రపంచ సాధనకు కాళ్ళు అరిగెలా తిరగడం మా ఉద్దేశం ఏమాత్రం కాదు. అంతటి విద్యవంతులు కూడ ధార్మిక సేవ చేస్తూ జీవితాన్ని గడపాలనేదియే మా ఆకాంక్ష. ఇందుకోసమే ఈ మదర్స యొక్క అవసరం ఉన్నదని భావిస్తున్నాను. బహుశా ఇది ధార్మిక సేవ కొరకు ప్రేరణ కల్పించును. "

**(మల్ఫూజాత్ సంపుటి 8, పేజి 279-280)**

ధార్మిక సేవనే అసలైన పరమార్థముగా పేర్కొనుచు హుజూర్ (అ) ఇలా తెలిపారు: " ఈ మార్గంలో నాకు అనుభవం ఉన్నది. కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం, ఆశిస్సులతో నేను ఈ జీవిత పరమార్థాన్ని, అభిరుచి నుండి అనుభూతిని పొందాను. అల్లాహ్ మార్గంలో జీవితాన్ని అంకితం చేయడం కోసం ఒకవేళ మరణించిన తరువాత మరల సజీవపర్చబడినచో మరల మరణించినచో, ఆపై మరల సజీవపర్చబడినచో అలా ప్రతిసారి నా ఆకాంక్ష ఒక అనుభూతితో పెంపొందాలనే నేను ఆశిస్తున్నాను. "

**(మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 370)**

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఆధ్యాత్మిక పిలుపుపై జమాఅత్ సభ్యులు మనస్ఫూర్తిగా లబ్బైక్ అని సమాధానం ఇచ్చారు. గత 125 సంవత్సరాలలో నేటి వరకు వేలాది మంది తమ జీవితాన్ని దైవ మార్గంలో అంకితం చేస్తూ, ఇస్లాంవ్యాప్తి మార్గంలో అన్ని రకాల త్యాగాలను సమర్పించారు. ఆ జీవిత సమర్పితులు తమ ప్రాణాలను అంకితం చేయడమే కాకుండా, తమ సంపదను కూడ దైవ మార్గంలో ఖర్చుచేశారు. తమ వాక్కులు, తమ రచనల ద్వార ఈ మార్గంలో రాత్రింభవళ్ళు కష్టపడ్డారు. నేడు వారి పేర్లు అహ్మదియ్య చరిత్రలో ప్రకాశించే మీనారుల వలే విరజిమ్ముతున్నాయి. వారి పేర్లను నేడు మనం ఎంతో గర్వముగా ప్రస్తావించుతాము. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రథమ ఖలీఫా అయినా హజ్రత్ మౌలాన నూరొద్దీన్ సాహెబ్ రజియల్లాహు అన్‌హు గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సూచనల మేరకు ఖాదియాన్‌లోనే జీవనాన్ని కొనసాగించారు. తమ విజ్ఞానాన్ని, తమ ధనమును, తమ ఆస్తులను దైవ మార్గంలో ఖర్చు చేయుటకు సమర్పించారు.

హజ్రత్ మౌలానా నూరొద్దీన్ సాహెబ్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అభిమానంలో ఎంతగా అభివృద్ధి చెందరో, ఇస్లాం సేవస్ఫూర్తిని ఏ స్థాయి మేరకు కల్గియున్నారో, వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి వ్రాసిన ఒక లేఖ ద్వార బహిర్గతమవుతుంది. వారు ఇలా వ్రాశారు:

"మౌలానా, ముర్షదినా వ ఇమామనా!.

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌కాతహు.

ఓ గౌరవనీయుడా! నా దుఆ ఏమనగా, ఎల్లవేళల హుజూర్ సన్నిదిలోనే ఉపస్థితుడినై ఉండునుగాకా!. ఏ లక్ష్యం కొరకు ఇమాం గారు అవతరించబడ్డారో ఆ లక్ష్యంను పొందువాడిని అగుదును. ఒకవేళ అనుమతించినచో నేను నా ఉధ్యోగంను వదిలివేసి రాత్రింభవళ్ళు గౌరనీయ మహనీయుని సన్నిధిలోనే జీవించెదను. లేదా ఒకవేళ అనుమతించినచో ఈ ఉధ్యోగంను వదిలి ప్రపంచ వ్యాప్తముగా ప్రయాణిస్తూ ప్రజలను సత్య ధర్మం వైపు ఆహ్వానించెదను. ఆపై ఈ మార్గంలోనే ప్రాణాలను అర్పించెదను. నేను మీ మార్గంనకు సమర్పించుకుంటున్నాను. నాకున్న సదరు మొత్తం అది నాదు కాదు, మీకు చెందునది. హజ్రత్ పీర్ వ ముర్షిద్ నేను ఎంతో వినమ్రతతో విన్నవించునదేమనగా, నా మొత్తం ధనము, ఆస్తులు అన్నియు ఒకవేళ దైవ మార్గంలో ఖర్చుచేయబడినచో నేను నా జీవిత పరమార్థనముకు చేరుకున్నాను. "

**(ఫతహ్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పేజి 36)**

అమరులు, రాజకుమారులైన హజ్రత్ అబ్దుల్ లతీఫ్ సాహెబ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణను గూర్చి తెలుసుకున్న తరువాత అఫ్గనిస్తాన్ నుండి ఖాదియాన్‌కు చేరుకున్నారు. హుజూర్ (అ)కు మనస్ఫూర్తిగా అభిమానులైపోయారు. అఫ్గనిస్తాన్ చేరుకున్న తరువాత అక్కడి చక్రవర్తి ఇచ్చినటు వంటి గౌరవ మర్యాదలను కాదని, అన్ని రకాలుగా ప్రేరేపించినా, భయపెట్టినా వేటిని లెక్క చేయకుండా తమ ప్రాణాలను దైవ మార్గంలో అర్పించి, అమర వీరులకే నాయకులైనారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శిక్షణ పొందిన ఈ అనుచర వర్గం ఇస్లాం వ్యాప్తి కొరకు ఖాదియాన్ నుండి బయలుదేరి ప్రపంచ వ్యాప్తముగా చేరుకున్నారు. హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు అమెరికాకు చేరుకున్నారు. హాపిజ్ సూఫి గులాం ముహమ్మద్ సాహెబ్ గారు మారిషెష్‌కు చేరుకున్నారు. హజ్రత్ మౌలానా అబ్దుల్ రహీం సాహెబ్ నయ్యర్ రజి ఆఫ్రీకాకు, హజ్రత్ మౌల్వీ రహ్మతుల్లాహ్ సాహెబ్ రజి తూర్పు దేశాలకు, హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా గారు దిమష్కస్ మరియు ఫలస్తీనాకు చేరుకున్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో ప్రపంచ వ్యాప్తముగా వారు ఇస్లాం సందేశాన్ని చేరవేయు బాధ్యతను నెరవేర్చినారు. ఆ తరువాత అహ్మదియ్య ఖలీఫా పర్యవేక్షణలో, వారి అడుగుజాడలో అట్టి అనుచర వర్గంను అనుసరిస్తూ వేలాది మంది తమ జీవితాలను అంకితం చేశారు. దాని ఫలితముగానే నేడు 200లకు పైబడిన దేశాలలో ఇస్లాం సందేశం చేరుకున్నది. 78 భాషలలో ఖుర్ఆన్ కరీం అనువాదం జరిగింది. వేలాది మంది ముబల్లిఘ్‌లు ఇస్లాం సందేశాన్ని చేరవేయు పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ క్రమంలో నేడు వాఖ్ఫినే నౌ యువకులు కూడ తమ జీవితాలను అంకితం చేస్తూ త్యాగస్ఫూర్తిని నెలకొల్పుచున్నారు. ప్రపంచంలోని రెండు పదుల సంఖ్యలోని దేశాలలో నూతన ప్రిటింగ్ ప్రెస్‌ల ద్వారా ఇస్లామీయ లిటరేచర్స్ ప్రచురించబడుతున్నాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో జామిఅత్‌లను ఏర్పాటు చేయడమైనది. వాటిలో జీవిత సమర్పితులు శిక్షణ పొందుతూ, ప్రపంచ వ్యాప్తముగా ఇస్లాం ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

జీవిత సమర్పితుల ఈ ప్రయాణం భారతదేశంలోని ఖాదియాన్ అనే నగరం నుండి ప్రారంభమై, నేడు ప్రపంచ వ్యాప్తముగా కొనసాగుతుంది. భారత

దేశ వాసులమైన మనం ఈ క్రింది విషయమై ఎంత గర్వించిన కూడ అది తక్కువే అవుతుంది. అదేమనగా మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అవతరించినటు వంటి దేశంలో జీవిస్తున్నాము. ఈ ప్రాంతం నుండే ఈ తేజస్సు ప్రపంచ వ్యాప్తముగా విస్తరించింది. కాని ఈ సందర్భమున మనం ఈ త్యాగ స్ఫూర్తి ప్రయాణంలో మనం ఏ స్థానంలో ఉన్నమో అని ఎంతో నెమ్మదిగా మన మనస్సులను పరిశీలించి చూసుకోవలసిన అవసరం ఉన్నది. ఐదవ ఖలీఫా గారి ఈ శుభప్రదమైన కాలంలో జమాఅత్ రాత్రింభవళ్ళు అభివృద్ధి చెందుతూ పోతుంది. భారతదేశంలో ఉన్నటు వంటి మనలో ప్రతి ఒక్కరు జీవిత సమర్పిత ఈ కార్యక్రమంలో మనం ఎక్కడ నిలిచాము అనే అంశంపై పున:పరిశీలన చేసుకోవాలి.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా పేర్కొన్నారు:

" మీలో 15 సంవత్సరాల వయస్సు గలవారు, 15 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఇకపై మీ భవిష్యత్తును గూర్చి, జీవన ప్రమాణికాలను గూర్చి ఆలోచనలు చేస్తుంటారు. నిశ్చయముగా మీరు మీకు ఆసక్తి ఉన్నటు వంటి రంగాలను ఎంచుకోవచ్చును. కాని నేను మీలో అత్యధికులకు సూచించునదేమనగా, జామిఅ అహ్మదియ్యలో చేరుటను గూర్చి మీరు ఆలోచించాలి. ఇందుకు గల కారణం ఏమిటనగా, మనకు ప్రపంచ వ్యాప్తముగా ముభల్లఘ్‌ల అవసరం చాలా ఎక్కువగా ఉన్నది. " **(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 19 ఆగష్టు 2016)**

మరల ఇలా తెలిపారు:

"వాఖ్ఫినే నౌ యువకులలో అధికులు జామిఅలో చేరవలెయును. మన ముందు ప్రపంచ మైదానం మొత్తం ఖాళిగా ఉన్నది. ఆసియా, ఆఫ్రికా, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, ద్వీపములు ఇలా అన్ని చోట్లకు మనం చేరుకోవలెను. ప్రతి ప్రాంతానికి చేరుకోవలెను. కేవలం ఖండాలలో, దేశాలలో, నగరాలలో కాదు, ప్రతి ప్రాంతానికి, ప్రతి గ్రామానికి, ప్రపంచంలోని ప్రతి వ్యక్తి వరకు మనం ఇస్లాం యొక్క సుందరమైన బోధనలను చేరవేయవలెను. ఇందుకోసం కొంత మంది ముబల్లిఘ్‌లు ఈ కర్తవ్యాన్ని పూర్తి స్థాయిలో నెరవేర్చలేరు."

**(జుమా ప్రసంగం, 18 జనవరి 2013)**

మొత్తానికి భారతదేశానికి చెందిన నవ యువకులు, ప్రత్యేకించి వాఖ్ఫీనే నౌ యువకులు శుభప్రదమైన జీవిత సమర్పిత కార్యక్రమము, జీవితాన్ని అందించే మైదానంలో ముందుకు రావదుకలసిన అవసరం ఉన్నది. ఇందుకోసం ధృఢ సంకల్పం, పూర్తి స్థాయిలోని ఆధ్యాత్మిక ఉత్సాహం ఉండవలెను. వీటికి తోడు దుఆలతో కూడ సహాయంను పొందవలెను. ఎందుకనగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఇలా తెలిపారు. నేడు ఇస్లాంను ప్రకాశింపజేయు ఆధారాలు, నిదర్శనాల మరియు దుఆలతోనే విజయం సాధ్యమవుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రియమైన సమాజంలో పరిగణించబడుటకు, హజ్రత్ అమీరుల్ మోమినీన్ గారి శుభప్రదమైన పిలుపును స్వీకరించునట్టి భాగ్యాన్ని అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించు గాకా!.

(ఆమీన్)

---

**(మల్ఫూజాత్ 1వ పేజి తరువాత)**

నా ఆకాంక్ష ఏమిటనగా, దైవ మార్గంలో జీవితాన్ని అంకితం చేయడానికి ఒకవేళ మరణించిన తరువాత మరల సజీవపర్చినా, మరల మృతి చెందినా, మరల సజీవపర్చినా ప్రతిసారి నా ఈ ఆకాంక్ష అట్టి అభిరుచితో పెరుగుతూనే ఉంటుంది. నిజానికి నేను స్వయముగా అనుభవాన్ని కల్గియున్నాను. పరీక్షించి చూశాను. ఈ జీవిత అంకితం కొరకు అల్లాహ్ తాలా నాకు ఎంతటి ఉత్సాహాన్ని అనుగ్రహించాడనగా, ఒకవేళ ఈ జీవిత అంకితానికి ఎలాంటి పుణ్యఫలము మరియు ప్రయోజనం లేదు, నిజానికి బాధలను, కష్టాలను అనుభవించవలసి ఉంటుందని తెల్పినా కూడ, నేను ఇస్లాంకు సేవ చేయకుండా ఉండలేను. "

**(అల్ హకమ్, సంపుటి 4, సంచిక 31, దివి: 31 ఆగష్టు 1900, పేజి 3-4) (తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, తఫ్సీర్ బఖర అధ్యాయము. పేజి 201-202)**

---

### 131 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 131 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్ కొరకు 25, 26,27 డిశంబర్ 2026 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ పవిత్ర సభలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సభతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక మహాసభ అన్ని విధాలా విజయవంతమగుటకు, దీని ద్వారా సత్యవంతులు మార్గదర్శనము పొందాలని ప్రార్థనలు చేయగలరు. అల్లాహ్ అందరికి ఉత్తమ ప్రతి ఫలములు అందించు గాక!

**(నజారత్ ఇస్లాహ్ ఇర్షాద్ దక్షణ భారత దేశపు ఖాదియాన్)**

**(1వ పేజి తరువాత తఫ్సీర్)**

మరియు మీ లక్ష్యమును కూడ మీరు చేరుకుందురు. అదే విధముగా స్వలాత్ (ఆరాధన) అనే పదాన్ని దృష్టియందుంచుకున్నచో ఈ సూక్తి అర్థమేమనగా,

(1) ఓ విశ్వాసులారా! మీరు నమాజ్ ద్వారా అల్లాహ్ సహాయంను పొందండి!. (2) ఓ విశ్వాసులారా! మీరు దుఆల ద్వారా అల్లాహ్ సహాయంను పొందండి!. (3) ఓ విశ్వాసులారా! ధర్మంపై పటిష్టమైన స్థిరముతో ఉంటూ అల్లాహ్ సహాయంను పొందండి!. (4) ఓ విశ్వాసులారా! మీరు దేవుని ప్రాణుల పట్ల కరుణ మరియు దయతో వ్యవహరిస్తూ అల్లాహ్ సహాయంను పొందండి!. (5) ఓ విశ్వాసులారా! మీరు పాశ్చాత్తాపము మరియు ప్రాయశ్చిత్తములు చేసుకుంటూ అల్లాహ్ సహాయంను పొందండి!. (6) ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ ప్రవక్త (స)పై దరూద్‌ను పంపుతూ అల్లాహ్ సహాయంను పొందండి!. ఒక విధముగా చెప్పదలచినచో ఇవన్నియు అల్లాహ్ యొక్క సహాయ సహకారములను పొందు మార్గములు. ఫాతిహా అధ్యాయంలో "ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తఈన్ అని చదువుము" అని పేర్కొనడం జరిగింది. అనగా ఓ అల్లాహ్! మేము నిన్నే ఆరాధిస్తాము మరియు నీ సహాయంనే అర్థిస్తాము. సహాయంను ఏ విధముగా పొందగలము అనే ఆంతర్యాన్ని అల్లాహ్ తాలా ఇప్పుడు ఈ సూక్తిలో మనకు తెలియ జేయడం జరిగింది. ఇలా తెలిపాడు. ఆ మార్గాలు ఈ విధముగా గలవు. మొదటి మార్గం ఏమనగా, దైవ మార్గంలో ఎదురయ్యే కష్టాలు, నష్టాలు, చేయవలసిన త్యాగాలకు మీరు ఆందోళన చెందకూడదు. రెండవది: అల్లాహ్ తాలా మిమ్ములను నిలవరించు మార్గముల నుండి ఆగిపొమ్ము. మూడవది: దైవ సామీప్యతను పొందుటకు తప్పకుండా చేయవలసిన త్యాగాలను కొనసాగిస్తూ ఉండండి. వాటిని ఆపకూడదు. వాటిని నిరంతరంగా, క్రమబద్ధతతో చేయండి. నాలుగవది: మీరు చేయు త్యాగాలకు ఉత్తమ ప్రతిఫలములు లభించాలని, ఆ త్యాగాలను స్వీకరిస్తూ, విజయాన్ని ప్రసాదించాలని దుఆ చేస్తూ ఉండాలి. ఐదవది: పేదవారి పట్ల సౌమ్యముగా వ్యవహరించాలి. ప్రేమగా ఆదరించాలి. దేవుని ప్రాణులకు సౌఖ్యమును కల్గించడం వలన మీ పట్ల కూడ దేవుడు హర్షంను వ్యక్తపరుస్తాడు. ఆరవది: ఎల్లప్పుడు దైవంతో మీ పాపములకు క్షమాపణలు కోరుకుంటూ ఉండవలెను. ఏడవది: దైవ ప్రవక్తలపై దరూద్ పంపుతూ ఉండాలి. ఎందుకనగా, వారి వలనే మీకు దైవం వరకు చేరుకొను భాగ్యం లభించింది. ఎనమిది: దైవ ధర్మంపై పటిష్ట విశ్వాసంతో జీవించుటకు ప్రయత్నించుము. తొమ్మిది: దృఢ సంకల్పంతో ప్రార్థనలు చేయవలెయును. ఈ విశయాలన్నింటిని అల్లాహ్ తాలా విజయ సాధనాలుగా పేర్కొన్నాడు. కావున దైవ సహాయ సహకారాలను పొందాలని తపించు వ్యక్తి ఈ తొమ్మిది అంశాలపై తప్పకుండా ఆచరించవలెను. అంతేగాని కేవలం నోటితో ఓ దేవుడా! నాకు సహాయం అందించుము అని మానవుడు దేవున్ని అర్థించడంలో ఎలాంటి అర్థం లేదు. సహాయ సహకారంను పొందుటకు ముందుగా ఈ అంశాలపై తప్పకుండా ఆచరించాలి. ఎవరైతే ఒకవైపు ఆందోళనతో నిరాశ చెంది, మరోవైపు అతని సహాయం కొరకు ఆకాశం నుండి దేవదూతలు దిగివస్తారని ఆశించుతాడో, అలాంటి వారు ఎన్నడు దైవ సహాయ సహకారాలను పొందుటలో విజయం సాధించలేదు. త్యాగాలు చేయుటకు భయపడు వ్యక్తి, దేవుడు నిర్దేశించిన బాధ్యతలను నెరవేర్చుటలో నిర్లక్ష్యం వహించే వ్యక్తి ఎన్నడు విజయాన్ని సాధించలేడు. దుఆలు చేయని వ్యక్తి, దైవ సన్నిధిలో వినమ్రతతో తన బాధలను వెల్లడించుకోలేని వ్యక్తి కూడ, తన విషయంలో దేవుడు అద్భుతాలు చూపుతాడని ఆశించు వ్యక్తి కూడ విజయాన్ని సాధించలేడు. ధార్మికపరమైన పౌరుషంను ప్రదర్శించని వ్యక్తి, ధార్మిక అభ్యున్నతికి సహాయం చేయని వ్యక్తి తన శత్రువులపై ఎన్నడు విజయాన్ని సాధించలేడు. పేదలు, నిస్సహాయులతో ప్రేమగా వ్యవహరించని వ్యక్తి, వారి సమస్యలను దూరం చేయలేని వ్యక్తి, తాను కష్టాలలో ఉన్నప్పుడు దేవుని సహాయం పొందడంలో విజయాన్ని సాధించలేడు. అల్లాహ్ ప్రవక్తలపై దరూద్ షరీఫ్ పంపని వ్యక్తి, వారి కోసం దుఆలు చేయని వ్యక్తి, వారి ఉపకారాలకు తన మనస్సులో కృతజ్ఞత భావాన్ని కల్గిలేని వ్యక్తి అల్లాహ్ సహాయాన్ని పొందడంలో విజయం సాధించలేడు. ఆరాధనలు మరియు ధార్మిక సేవ కొరకు తన పూర్తి జీవితాన్ని అంకితం చేయని వ్యక్తి, దైవసామీప్యపు ఉన్నత స్థాయిలను సాధించుటలో సఫలీకృతుడు కాలేడు.

**(తఫ్సీరే కబీర్, బఖర అధ్యాయం, పేజి 285-286)**

---

### ఉపశాఖల వార్షిక సమావేశాలు ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య, లజనా ఇమాఉల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్యల)కు చెందిన వార్షిక పమావేశాలు ఖాదియాన్ కొరకు 23, 24, 25 అక్టోబర్ 2026 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. ఇప్పటి నుండే ఈ పవిత్ర సమావేశాలలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సమావేశాలతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక సమావేశాలు అన్ని విధాలా విజయవంతమగుటకు, దీని ద్వారా సత్యవంతులు మార్గదర్శనము పొందాలని ప్రార్థనలు చేయగలరు. అల్లాహ్ అందరికి ఉత్తమ ప్రతి ఫలములు అందించు గాక!

# జుమా ప్రసంగము

"మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్య ఫలమును పొందలేరు. మీరు దేనినైన వినియోగించినచో అల్లాహ్ దానిని నిశ్చయంగా బాగుగా ఎరుగును."

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహం వల్లనే, జమాత్‌లోని అత్యధికులు ఆర్థిక త్యాగాలలో ఎంతో సంతోషంతో పాల్గొంటారు. కానీ నేను ఇంతకుముందు ప్రస్తావించినట్లుగా, కొందరిలో మాత్రం ఈ సంకోచం కనిపిస్తుంది. అటువంటి వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఈ ఆదేశాన్ని అనగా, అల్లాహ్ మార్గంలో సంపదను ఖర్చు చేయడం అత్యంత ఆవశ్యకం అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

ఇది 'వక్ఫ్-ఎ-జదీద్' పథకం యొక్క 69వ సంవత్సరం; 68వ సంవత్సరం ఇప్పుడే ముగిసింది, మరియు కొత్త వక్ఫ్-ఎ-జదీద్ సంవత్సరం ఇప్పుడు ప్రారంభమైంది. సర్వశక్తిమంతుడైన దేవుని కృపతో, సభ్యులు మొత్తం 14.97 మిలియన్ పౌండ్ల త్యాగం చేశారు. ఇది దాదాపు 15 మిలియన్ పౌండ్లకు సమానం. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 1.3 మిలియన్ పౌండ్ల పెరుగుదల.

భారతదేశంలోని స్థానాల విషయానికొస్తే, అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: కేరళ, తమిళనాడు, జమ్మూ కాశ్మీర్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర మరియు ఉత్తర ప్రదేశ్. భారతదేశంలోని టాప్ 10 జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: కోయంబత్తూర్, హైదరాబాద్, ఖాదియాన్, కాలికట్, మేళపాలయం, బెంగళూరు, మంజేరి, కోల్‌కతా, కెరాంగ్ మరియు కెరోలాయ్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 09 జనవరి 2026 ( 09 సులహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ۚ وَمَا تُنْفِقُوْا مِنْ شَيْءٍ فَإِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ ۔ (آل عمران:93)

అనువాదం: "మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్య ఫలమును పొందలేరు. మీరు దేనినైన వినియోగించినచో అల్లాహ్ దానిని నిశ్చయంగా బాగుగా ఎరుగును." (ఆలే ఇమ్రాన్:93)

ఈ సూక్తికి సంబంధించిన వ్యాఖ్యానంలో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజియల్లాహు అన్హు) గారు ఇలా వ్రాశారు:

"పవిత్ర ఖుర్ఆన్‌లోని బఖర అధ్యాయపు మొదటి 'రుకూ' (విభాగం) ప్రారంభములో, ధర్మనిష్టాపరుల గురించి వమిమ్మా రజఖ్‌నా హుం యున్‌ఫికూన్. అని ప్రస్తావించబడింది. అనగా అల్లాహ్ వారికి ప్రసాదించిన దాని నుండి వారు ఖర్చు చేస్తారు. ఈ విషయం మొదటి రుకూలో ప్రస్తావించబడింది. అంతేకాకుండా, ఈ అధ్యాయంలో వివిధ సందర్భాలలో అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయడంపై విశేషంగా నొక్కి చెప్పబడింది.... కాబట్టి, మీరు మీ సంపద నుండి ఖర్చు చేయనంత వరకు, మీరు నిజమైన పుణ్యాన్ని (సదాచారాన్ని) ఎప్పటికీ పొందలేరు." మరల ఇలా పేర్కొన్నారు: "నా అభిప్రాయం ప్రకారం, మిమ్మా తుహిబ్బూన అనే పద బంధానికి 'సంపద' అని అర్థం. ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా తెల్పుచున్నాడు. వ ఇన్నిహు లిహుబ్బిల్ ఖైరి లషదీద్. (ఆదియాత్:9) అనగా నిశ్చయంగా, మానవునికి సంపద అంటే చాలా ప్రేమ. కాబట్టి, నిజమైన పుణ్యాన్ని పొందాలంటే, తమ అత్యంత ప్రియమైన సంపద నుండి దైవ మార్గంలో ఖర్చు చేస్తూనే ఉండాలి. " (హఖాయిఖుల్-ఫుర్ఖాన్, సంపుటం 1, పుట 500)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడా వివిధ సందర్భాలలో ఈ విషయంపై వివరణ ఇచ్చారు. ఒక సందర్భంలో వారు ఇలా పేర్కొన్నారు.

"సంపద పట్ల వ్యామోహం కలిగి ఉండకూడదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా ఆదేశించాడు. లన్ తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్. "మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్య ఫలమును పొందలేరు."

మరల ఇలా పేర్కొన్నారు: "నిరుపయోగమైన మరియు విలువలేని వస్తువులను ఖర్చు చేయడం ద్వారా ఏ మానవుడు కూడ తాను ఏదో గొప్ప పుణ్యకార్యం చేశానని చెప్పుకోలేడు. పుణ్యానికి దారితీసే ద్వారం చాలా ఇరుకైనది. కాబట్టి, విలువలేని వస్తువులను ఖర్చు చేయడం ద్వారా ఆ ద్వారంలోకి ఎవరూ ప్రవేశించలేరనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఎందుకనగా, పవిత్ర ఖురాన్‌లో ఈ విషయం ఎంతో స్పష్టంగా ఇలా పేర్కొన్నది. లన్ తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్. "అనగా, మీకు అత్యంత ప్రియమైన మరియు విలువైన వస్తువులను మీరు ఖర్చు చేయనంత వరకు, మీరు అల్లాహ్‌కు ప్రియమైనవారిగా మరియు గౌరవనీయులుగా నిలిచే హోదాను పొందలేరు. ఒకవేళ మీరు కష్టాలను ఎదుర్కోవడానికి మరియు నిజమైన పుణ్యాన్ని పొందడానికి సిద్ధముగా లేనిచో, మరి మీరు విజయాన్ని మరియు శ్రేయస్సును ఎలా సాధించగలరు?"

(తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ), సంపుటి 2, పేజీలు 130-131)

కాబట్టి, మంచి ఆదాయం ఉన్నప్పటికీ, ఆర్థిక త్యాగాల విషయంలో మాత్రం సగటు ఆదాయం కలిగిన ఇతర అహ్మదీల స్థాయికి చేరుకోలేని వారు కొందరు ఉన్నారు. అటువంటి వారు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి: సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రకారం, మీకు అత్యంత ప్రీతికరమైన వస్తువులను ఆయన మార్గంలో ఖర్చు చేయడమే నిజమైన త్యాగం. అలా చేసినప్పుడు మాత్రమే, మీరు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నతను పొందగలుగుతారు మరియు ఆయన ఆశీర్వాదాలకు పాత్రులవుతారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్, తన మార్గంలో ఖర్చు చేయడం గురించి కేవలం ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే ప్రస్తావించలేదు; పవిత్ర ఖురాన్ అంతటా అనేక సందర్భాలలో ఆయన ఈ విషయాన్ని నొక్కి చెప్పారు. ఉదాహరణకు, ఒక చోట సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా తెలిపాడు.

وَأَنْفِقُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ وَلَا تُلْقُوْا بِأَيْدِيْكُمْ إِلَى التَّهْلُكَةِ وَأَحْسِنُوْا إِنَّ اللّٰهَ يُحِبُّ الْمُحْسِنِيْنَ ۔ (البقرة:196)

అనువాదం: అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయండి; మీ స్వహస్తాలతో మీ వినాశనను తెచ్చుకోకండి. మరియు సత్కార్యాలు చేయండి. నిశ్చయంగా, సత్కార్యాలు చేసేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు." (బఖర: 196)

కాబట్టి, కొన్ని సందర్భాలలో, అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయకపోవడం వినాశనానికి దారితీస్తుంది.

ఒకవైపు, మనం 'ఈ కాలపు ఇమామ్'ను అంగీకరించామని, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి భవిష్యవానిని నెరవేర్చేవారమని, ప్రవక్త (స) భవిష్యవాణి ప్రకారం, మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) వారి జమాత్‌లో చేరామని మనం చెప్పుకుంటాము. మరోవైపు, కొన్నిసార్లు ఆర్థిక త్యాగాలు చేయడానికి మనలో సంకోచం కనిపిస్తుంది. ఇది సరైన పద్ధతి కాదు.

సాధారణంగా చెప్పాలంటే, జమాత్ సభ్యులు ఈ విషయంపై ఎంతో శ్రద్ధ వహిస్తుంటారు. కానీ కొందరిలో ముఖ్యంగా సర్వోన్నతుడైన అల్లాహ్ గొప్ప ఆర్థిక స్తోమతను ప్రసాదించినటువంటి వారిలో కొన్నిసార్లు ఈ విధమైన వైఖరి చోటు చేసుకుంటుంది.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహం వల్లనే, జమాత్‌లోని అత్యధికులు ఆర్థిక త్యాగాలలో ఎంతో సంతోషంతో పాల్గొంటారు. కానీ నేను ఇంతకుముందు ప్రస్తావించినట్లుగా, కొందరిలో మాత్రం ఈ సంకోచం కనిపిస్తుంది. అటువంటి వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఈ ఆదేశాన్ని అనగా, అల్లాహ్ మార్గంలో సంపదను ఖర్చు చేయడం అత్యంత ఆవశ్యకం అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

నిజానికి, ఎక్కువ సంపాదించే వారిలో, వివిధ జమాత్ పథకాలలో పాల్గొని ఉదారంగా త్యాగం చేసేవారు కొందరు ఉన్నారు. కాని ఇక్కడ నేను తెల్పునదేమనగా, కొందరు విధిగావించబడిన చందా అనగా హిస్సా ఆమద్ వంటివి సరైన నిబంధన మేరకు చెల్లించరు. లేదా క్రమబద్ధముగా చెల్లించరు. ఇలాంటి వారు తమను సరిచూసుకోవాలి.

మరల సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో మరోచోట ఇలా పేర్కొన్నాడు:

اٰمِنُوْا بِاللّٰهِ وَ رَسُوْلِهٖ وَ اَنْفِقُوْا مِمَّا جَعَلَكُمْ مُّسْتَخْلَفِيْنَ فِيْهِ فَالَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَ اَنْفَقُوْا لَهُمْ اَجْرٌ كَبِيْرٌ -(الحدید:8)

అనువాదం: "ఓ ప్రజలారా!, అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించండి మరియు అల్లాహ్ మార్గంలో ఆయన మిమ్మల్ని వారసులుగా చేసిన దాని నుండి ఖర్చు చేయండి. మరియు మీలో ఎవరైతే విశ్వసించి, ఖర్చు చేస్తారో వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది." (హదీద్:8)

ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన మార్గంలో ఖర్చు చేసేవారికి గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తానని వాగ్దానం చేశాడు.

అలాగే, అల్లాహ్ ఇలా తెల్పినాడు.

وَمَا لَكُمْ اَلَّا تُنْفِقُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ وَلِلّٰهِ مِيْرَاثُ السَّمٰوٰتِ وَالْاَرْضِ-(الحدید:11)

అనువాదం: " మీకు ఏమైంది?. మీరు అల్లాహ్ మార్గంలో ఎందుకు ఖర్చు చేయరు, నిజానికి భూమ్యాకాశముల వారసత్వం అల్లాహ్‌కే చెందుతుంది!"

(హదీద్:11)

అనగా, ఈ ప్రపంచంలో మానవుని ఆధినంలో ఉన్న ప్రతి ఒక్కదానిని చివరికి మానవుడు దానిని విడిచిపెట్టి చనిపోతాడు. మరియు అది అల్లాహ్ యొక్క ఆధీనంలోకి వస్తుంది. మానవుని ఆధీనంలో ఏదీ ఉండదు. ఆస్తి కూడా పంపిణీ చేయబడుతుంది. ఒకవేళ వారసులు నీతిమంతులు కాకపోతే, వారు దానిని వృధా చేస్తారు. చివరికి, అతని చేతుల్లో ఏమీ మిగలదు. ఈ లోకంలోనూ మిగలదు. పరలోకంలోనూ మిగలదు. కాబట్టి, ముందు నుండే అల్లాహ్‌కు భయపడి, ఆయన ప్రీతి కోసం ఖర్చు చేయాలి. అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అందులో శుభాలను (బర్కత్) కలుగజేస్తాడు, అలాగే భవిష్యత్ తరాలను కూడా సంరక్షిస్తాడు.

అదే విధంగా, పవిత్ర ఖురాన్‌లో మరొక చోట సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా తెలిపాడు.

فَاتَّقُوا اللّٰهَ مَا اسْتَطَعْتُمْ وَ اسْمَعُوْا وَ اَطِيْعُوْا وَ اَنْفِقُوْا خَيْرًا لِّاَنْفُسِكُمْ وَمَنْ يُّوْقَ شُحَّ نَفْسِهٖ فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ-(التغابن:17)

అనువాదం: "కాబట్టి, మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్‌కు భయపడండి. వినండి, విధేయత చూపండి మరియు ఆయన మార్గంలో ఖర్చు చేయండి. ఇది మీకే మేలు చేకూరుస్తుంది. మరెవరైతే తమ మనస్సులోని పిసినారితనం నుండి విముక్తులవుతారో, అటువంటివారే విజయం సాధించువారు."

(అత్తఘాబూన్:17)

ఈ విధంగా, పిసినారితనం మరియు లోభత్వం సరైనవి కావని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రకటించాడు. ఒకవేళ ఎవరైనా అల్లాహ్ అనుగ్రహాలకు పాత్రులు కావాలని ఆశిస్తే, వారు తప్పకుండా అతని మార్గంలో ఖర్చు చేయాలి. అదే రీతిలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో మన సంపదను ఖర్చు చేయమని మనల్ని ప్రోత్సహించే లెక్కలేనన్ని ఇతర సూక్తులు పవిత్ర ఖురాన్‌లో ఉన్నాయి. మరియు ఈ యుగంలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదే పదే నొక్కి చెప్పినట్లుగా, మత వ్యాప్తికి, మతపరమైన కార్యకలాపాలను విస్తరించడానికి మరియు ఇస్లాం ప్రచారానికి సంపద అవసరం. కావున ఇందుకోసం మీరు ఖర్చు చేయాలి.

నేను చదివి వినిపించిన సూక్తిలో వివరించినట్లుగా, మతం కోసం తమ సంపదను ఖర్చు చేసేవారు కేవలం వారు మాత్రమే ప్రయోజనం పొందడం కాకుండా, మొత్తం జాతికే ప్రయోజనం చేకూర్చినవారవుతారని గుర్తుంచుకోవాలి. కాబట్టి, జాతి పట్ల మరియు మానవాళి పట్ల మనకున్న సానుభూతి వలన మనం అల్లాహ్ మార్గంలో తప్పకుండా ఖర్చు చేయాలి. ఆ ఖర్చు ప్రజలకు సహాయపడుతుంది, అలాగే ఇస్లాం వ్యాప్తికి కూడా దోహదపడుతుంది.

హదీసులలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను ఆర్థిక త్యాగాలు చేయమని ఉద్బోధించిన అనేక సందర్భాలు కూడా కనిపిస్తాయి.

హజ్రత్ హసన్ (ర.అ) ఇలా ఉల్లేఖించారు. ఇది ఒక 'హదీసే ఖుద్సీ' (అల్లాహ్ వాక్కులను ప్రవక్త ద్వారా తెలియజేసే హదీస్) మహా ప్రవక్త (స.అ.స) అల్లాహ్ మాటలను తెలియజేస్తూ ఇలా అన్నారు:

"ఓ ఆదము కుమారుడా! నీవు నీ సంపదను (నిధిని) నాకు అప్పగించి, నీవు నిశ్చింతగా ఉండుము. దానిని అగ్ని దహించివేస్తుందన్న భయం ఉండదు, నీటిలో మునిగిపోతుందన్న భయం ఉండదు, దొంగలు అపహరిస్తారన్న భయం కూడా ఉండదు. నా వద్ద భద్రపరచబడిన ఆ సంపదను, నీకు అత్యంత అవసరమైన రోజున నేను నీకు పూర్తిగా తిరిగి ఇస్తాను."

(అల్ జామిఉఅ లిషుఅబిల్ ఈమాని, సంపుటి 5, పేజి 45, హదీస్ 3071)

కాబట్టి, ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చేసిన వాగ్దానం. అదేమిటంటే, మీరు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తే, అల్లాహ్ ఆ సంపదను మీకు పూర్తిగా తిరిగి ఇస్తాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో కూడా ఇలా తెలిపాడు.

وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ يُّوَفَّ اِلَيْكُمْ وَاَنْتُمْ لَا تُظْلَمُوْنَ-(البقرۃ:273)

అనువాదం: "మరియు మీరు ఏ సంపదను ఖర్చు చేసినా, అది మీకు పూర్తిగా తిరిగి చెల్లించబడుతుంది; మీకు ఏమాత్రం అన్యాయం జరగదు."

(బఖర: 273)

మరొక చోట, ఆ సంపద అనేక రెట్లు అధికంగా తిరిగి ఇవ్వబడుతుందని కూడా పేర్కొనబడింది. అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసేవారికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసాదించే విధానాలు ఇవే. నేడు మనం అదృష్టవంతులం. నేను ఇంతకు ముందు ప్రస్తావించినట్లుగా, అహ్మదీలలో అత్యధికులు ఈ వాస్తవాన్ని బాగా అర్థం చేసుకున్నారు. వారు అల్లాహ్ మార్గంలో ఉదారంగా ఖర్చు చేస్తున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో కూడా ఇటువంటి దాన ధర్మాలకు సంబంధించిన ఉదాహరణలు అనేకంగా ఉన్నాయి. వాస్తవానికి, వాటిని చూస్తూ హుజూర్ (అ) ఒకసారి ఇలా తెలిపారు. పేదరికంలో ఉన్న ఈ ప్రజలు మతం కోసం ఇంత గొప్పగా త్యాగాలు చేయడం చూసి నేను ఆశ్చర్య పోతున్నాను. (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 263)

నేడు కూడా అదే పరిస్థితి ఉంది. సాధారణంగా, చాలా మంది అహ్మదీయులు తాము సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలోనే ఖర్చు చేయాలని బాగా అర్థం చేసుకున్నారు. వారికి ఈ విషయంపై పూర్తి అవగాహన ఉంది.

పేదవారిలో లేదా మధ్య తరగతికి చెందిన వారిలో చాలామంది గొప్పగా త్యాగాలు చేయడం నేను చూశాను. ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ సంపదను వారికి తిరిగి ఇస్తాడని, లేదా వారు అల్లాహ్ యొక్క అనుగ్రహాలకు పాత్రులవుతారని వారికి అవగాహన ఉంది.

ఇది ఎలా జరుగుతుందో అల్లాహ్‌కే బాగా తెలుసు, కానీ అవి ఈ లోకం లోనూ, పరలోకంలోనూ ప్రసాదించబడతాయి.

వాస్తవమేమనగా, పరలోకంలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దానిని ఒక ప్రతిఫల రూపంలో తిరిగి ఇస్తాడు. దానిని వారి ప్రతిఫలంలో చేర్చుతాడు. ఈ త్యాగాలు వారి హోదాలను ఉన్నతీకరించడానికి ఒక సాధనంగా మారతాయి.

ఆ తర్వాత, మరో హదీసులో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు:

ఎవరైతే తమ స్వచ్ఛమైన సంపాదన నుండి ఒక్క ఖర్జూర పండును అల్లాహ్ మార్గంలో సమర్పించినా కూడ, అల్లాహ్ స్వచ్ఛమైన దానిని మాత్రమే స్వీకరిస్తాడు. కావున అల్లాహ్ ఆ ఖర్జూర పండును తన కుడిచేతితో స్వీకరించి, అది ఒక పర్వతంలా అయ్యేంత వరకు దానిని వృద్ధి చేస్తూనే ఉంటాడు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా ఉదాహరణ ఇచ్చారు: మీలో ఒకరు ఒక చిన్న దూడను పెంచి పెద్ద చేయగా, అది ఒక జంతువుగా మారినట్లుగా.

(సహీ-బుఖారీ, సంపుటి 3, పేజీలు 28-29, కితాబు జ్జకాత్, బాబ్ సద్కత్ మన్ కసబ తయ్యబు హదీస్ 1410, నజరత్-ఎ-ఇషాత్, రబ్వా)

ఏ విధముగానైతే ఒక చిన్న దూడను పెంచి పెద్ద చేయగా అది ఒక పెద్ద జంతువుగా మారుతుందో అదే విధముగా ఒకవేళ మీరు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసినచో అల్లాహ్ తాలా కూడ మీ సంపదను వృద్ధి చేయును. అయితే, ఆ సంపద స్వచ్ఛమైనదై ఉండాలనేది షరతు. అది అక్రమ మార్గాల ద్వారా సంపాదించినదై ఉండ కూడదు, లేదా చట్టవిరుద్ధమైన పద్ధతుల ద్వారా పొదుపు చేసి చందాగా ఇచ్చినదై ఉండకూడదు. అలా కాదు. వాస్తవమేమనగా, సంపద స్వచ్ఛమైనదైతేనే సర్వోన్నతుడైన అల్లాహ్ దానిని స్వీకరిస్తాడు.

మరొక హదీసులో ఇలా గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు:

"తీర్పు దినాన, తీర్పు పూర్తయ్యే వరకు, అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసేవారు తాము ఖర్చు చేసిన సంపద నీడలోనే ఉంటారు."

**(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి. 5, పేజి 895, హదీస్ 17466, మక్తబా ఆలముల్-కుతుబ్, బీరుట్)**

మొత్తానికి, తీర్పు రోజున కూడా, ఆర్థిక త్యాగాలు, అవి మంచి ఉద్దేశ్యంతో మరియు స్వచ్ఛమైన సంపదతో చేసినవైతే, అవి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయను ఆకర్షించడానికి మరియు ఆకర్షించడానికి ఒక సాధనంగా మారతాయి. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, జమాత్ సభ్యులు ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకున్నారు. ఎందుకంటే ధర్మ మార్గంలో నడిచే వారి ఆర్థిక త్యాగాలు అంగీకరించబడతాయి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాటిని సమృద్ధిగా ప్రసాదిస్తాడని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పేర్కొన్నాడు. జమాత్‌లోని చాలా మంది సభ్యులు దీనికి అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నిస్తారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ఒక చోట ఇలా తెలిపాడు.

وَمَنْ يَّتَّقِ اللّٰهَ يَجْعَلْ لَّهٗ مَخْرَجًا ۔ وَّيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا يَحْتَسِبُ ؕ وَمَنْ يَّتَوَكَّلْ عَلَى اللّٰهِ فَهُوَ حَسْبُهٗ ؕ اِنَّ اللّٰهَ بَالِغُ اَمْرِهٖ ؕ قَدْ جَعَلَ اللّٰهُ لِكُلِّ شَيْءٍ قَدْرًا -(الطلاق:3-4)

అనువాదం: "అల్లాహ్‌కు భయపడేవారి కొరకు అతను ఏదేని ఒక ముక్తి

మార్గాన్ని చూపును. అతను ఊహించని చోట నుండి అతనికి అతడు అహారమును అందిస్తాడు. అల్లాహ్‌ను నమ్మిన వారి కొరకు అతడు చాలు. నిశ్చయంగా, అల్లాహ్ తమ ఉద్దేశ్యాన్ని సాధించి తీరును. అల్లాహ్ ప్రతి దానికీ ఒక ప్రణాళికను సిద్ధపర్చి యున్నాడు." (తలాఖ్: 3-4)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

"దైవభీతి మరియు పవిత్రతలో మనం ఎంతవరకు పురోగతి సాధించామో మనం ఎల్లప్పుడూ పరీక్షించుకోవాలి. ఇందుకు ప్రమాణికం ఖురాన్. అల్లాహ్ తాలా ఒక నీతిపరుని లక్షణాలలో ఒక లక్షణమును గూర్చి అనగా అల్లాహ్ తాలా నీతి పరున్ని ప్రాపంచిక అయిష్టతల నుండి విముక్తిని చేస్తూ, స్వయముగా అతని వ్యవహారాలకు సంరక్షకుడిగా (జామీనుగా) నిలుస్తాడు అని పేర్కొన్నాడు. ఈ విషయాన్నే ఇలా తెలిపాడు. వమన్ య్యత్తఖిల్లాహ యజ్అల్లహు మఖ్‌రజా. వ్వ యర్‌జుఖ్‌హు మిన్ హైసు లా యహ్‌తసిబు (తలాఖ్:3-4) అనగా, సర్వశక్తి మంతుడైన అల్లాహ్‌కు భయపడు వారి కొరకు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి కష్టం నుండి బయటపడే మార్గాన్ని వారికి కల్పిస్తాడు. కేవలం సర్వశక్తిమంతుడైన ఆ అల్లాహ్‌కు భయపడే వారే, అల్లాహ్ కొరకు త్యాగాలు చేస్తారు. మరియు ఆయన ప్రీతి కొరకే త్యాగాలు చేస్తుంటారు. వారు అలా చేసినప్పుడు, తమ అవసరాలు ఎలా తీరుతాయో? తమ ఖర్చులు ఎలా సమకూరుతాయో? అనే చింతన వారికి ఆపై ఉండదు. అల్లాహ్ తాలా వారి కోసం మార్గాలను తెరుస్తూనే ఉంటాడు.

హుజూర్ (అలైహిస్సలాం) ఇలా పేర్కొన్నారు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి కష్టం నుండి బయటపడే మార్గాన్ని వారికి కల్పిస్తాడు మరియు వారు ఊహించలేని రీతిలో వారికి జీవనోపాధిని సమకూరుస్తాడు."

(మల్ఫూజాత్, సంపుటి 1, 2022, పేజీలు 10-11)

మరొక చోట హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు:

"సర్వశక్తిమంతుడైన అల్లాహ్, తన ప్రీతి కొరకు త్యాగాలు చేసేవారిని మరియు నీతి మార్గంలో నడిచేవారిని ఆపదల నుండి రక్షిస్తాడు."

మరల ఇలా తెలిపారు:

"సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎవరికి సంరక్షకుడిగా నిలుస్తాడో, వారు ప్రపంచపు బాధల నుండి రక్షింపబడతారు " వారు కష్టాల నుండి మరియు ఇబ్బందుల నుండి కాపాడబడతారు. "మరియు వారు నిజమైన సౌఖ్యం, ప్రశాంతతలతో కూడిన జీవితంలోకి ప్రవేశిస్తారు. వారి కొరకే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఈ వాగ్దానం ఉంది: వమన్ య్యత్తఖిల్లాహ యజ్అల్లహు మఖ్‌రజా. వ్వ యర్‌జుఖ్‌హు మిన్ హైసు లా యహ్‌తసిబు అనగా, 'ఎవరైతే ధార్మికతను అవలంబిస్తారో, సర్వ శక్తిమంతుడైన అల్లాహ్ తన కృప ద్వారా వారిని ప్రతి ఆపద నుండి, ప్రతి బాధ నుండి విముక్తులను చేస్తాడు. వారి జీవనోపాధి బాధ్యతను ఆయనే స్వయంగా పర్యవేక్షిస్తాడు మరియు వారు ఊహించలేని మార్గాల ద్వారా వారికి జీవనోపాధిని సమకూరుస్తాడు."

(మల్ఫూజాత్, సంపుటి 6, పుట 217, 2022)

అదే విధముగా మరొక చోట, హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు:

"సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పై విశ్వాసం ఉంచి, ఆయన వైపు మొగ్గు చూపేవారి సంపద ఎన్నడూ వృధా కాదు."

మరల ఇలా అన్నారు,

"సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌యే నిజమైన ప్రదాత. ఆయనపై విశ్వాసం ఉంచిన వ్యక్తి ఎన్నడూ జీవనోపాధికి లోటు లేకుండా ఉంటాడు. ఆయన (అంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్) తనపై విశ్వాసం ఉంచిన వ్యక్తికి, ప్రతి చోటు మరియు ప్రతి ప్రదేశం నుండి జీవనోపాధిని కల్పిస్తాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా తెలిపాడు: " నాపై ఆధారపడి, నాపై విశ్వాసం ఉంచేవారిపై, నేను ఆకాశం నుండి జీవనోపాధిని వర్షింపజేస్తాను మరియు అతని పాదాల క్రింద నుండి జీవనోపాధిని బయటకు తీస్తాను.' కాబట్టి, ప్రతి వ్యక్తి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పై విశ్వాసం పెంచుకోవాలి."

(మల్ఫూజాత్, సంపుటి 9, పేజీలు 240-241, 2022)

అదేవిధంగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వివిధ సందర్భాలలో (ఈ అంశంపై )సలహాలు ఇచ్చారు మరియు ఈ సూక్తి యొక్క వ్యాఖ్యానాన్ని కూడా వివరించారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రత్యేక అనుగ్రహం వలన జమాత్ సభ్యులు ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారు. జమాత్ కోసం త్యాగాలు కూడ చేస్తున్నారు. మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహ ఫలాలను కూడ వీక్షిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మనం లెక్కలేనన్ని ఉదాహరణలను చూస్తాము. ప్రస్తుతం నేను వక్ఫ్-ఎ-జదీద్ గురించి మాట్లాడుతున్నాను కాబట్టి, వక్ఫ్-ఎ-జదీద్ కోసం చందాలు ఇచ్చినందున, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చేత ఆశీర్వదించబడిన వారి యొక్క కొన్ని ఉదాహరణలను నేను ప్రస్తావిస్తాను. లేదా, త్యాగాలు చేసినందున అల్లాహ్ తమ అవసరాలను తీరుస్తాడని నమ్మేంత నిశ్చయత మరియు విశ్వాసం అల్లాహ్ పై ఉన్నవారికి సంబంధించిన ఉదాహరణలను కూడా ప్రస్తావిస్తాను.

నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా, మధ్య లేదా తక్కువ ఆదాయం ఉన్న ప్రజలలోనే త్యాగ స్ఫూర్తి చాలా బలంగా ఉంటుంది మరియు సాధారణంగా వారి ఉదాహరణలే మన ముందు ప్రదర్శించబడతాయి.

ఇండోనేషియాలో పంగీర్ అనే ఒక స్థానిక జమాత్ ఉంది. జమాత్ సభ్యురాలైన తాహిరా సాహిబా ఇలా అన్నారు, "నేను పార్ట్‌టైమ్ టీచర్‌గా పని చేస్తున్నాను. నా జీతం చాలా తక్కువగా ఉండేది. వక్ఫ్-ఎ-జదీద్ ఆర్థిక సంవత్సరం చివరిలో, నేను వాగ్దానం చేసిన రూ. 1,30,000 ఇంకా చెల్లించాల్సి ఉందని జాతీయ కార్యదర్శి సాహిబ్ నుండి నాకు ఒక సందేశం వచ్చింది. నేను ఒక చిన్న వ్యాపారం ప్రారంభించడం కోసం మాత్రమే కొంత డబ్బును పొదుపు చేశాను." నా వాగ్దానానికి సమానమైన మొత్తం నా వద్ద ఉన్నప్పటికీ, నేను దానిని వ్యక్తిగత అవసరాల కోసం దాచుకున్నాను. ఆమె ఇలా తెల్పింది, "మొదట నా హృదయంలో సంఘర్షణ కలిగింది, కానీ ఆ తర్వాత నేను అల్లాహ్‌పై నమ్మకం ఉంచి, నా దగ్గర ఉన్న మొత్తం డబ్బును వక్ఫ్-ఎ-జదీద్‌లో ఇచ్చాను. ఆ తర్వాత, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నన్ను ఆశీర్వదించాడు. నాకు అత్యవసరంగా అవసరమైన నగదును బోనస్ రూపంలో పాఠశాల నుండి ఊహించని విధంగా అందుకున్నాను. దీనితో పాటు, ప్రభుత్వ సబ్సిడీలు పొందుతున్న వారి జాబితాలో నా పేరు కూడా చేర్చబడిందనే శుభవార్తను అందుకున్నాను." ఆమె ఇలా అంటుంది, "నా అవసరాలు తీర్చినందుకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు నా కృతజ్ఞతను పూర్తిగా తెలియజేయకముందే, ఆ సమయంలోనే, నేను సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నా టీచర్ రిజిస్ట్రేషన్ నంబర్ కూడా జారీ చేయబడింది." ఆమె ఇలా అంటుంది, "నా చందా యొక్క ప్రాముఖ్యత కారణంగానే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఈ అనుగ్రహం లభించిందని నేను దృఢంగా నమ్ముతున్నాను."

కెన్యా, తూర్పు ఆఫ్రికాలోని ఒక దేశం. ఇండోనేషియా మరియు కెన్యా మధ్య వేల మైళ్ల దూరం ఉంది, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల సభ్యుల మనస్తత్వం మరియు వైఖరి ప్రతిచోటా ఒకే విధంగా ఉన్నాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని కూడా ఎలా ఆశీర్వదిస్తాడో వినండి.

కెన్యా అమీర్ జమాత్ వ్రాసిన దాని ప్రకారం, ఒక స్థానిక ముఅల్లిమ్, తనకు నిజమైన, క్రమమైన ఆదాయం ఏమీ లేకపోయినప్పటికీ క్రమం తప్పకుండా చందాను చెల్లించే ఒక మహిళ కథను వివరించారు. అటువంటి కష్ట పరిస్థితులలో, డబ్బు ఎంత అవసరమో, దానిపై ఎంత ప్రేమ ఉంటుందో, ఉండాలో మనకు అర్థమవుతుంది. కాబట్టి, అటువంటి స్థితిలో ఒకరు తమ సంపదను ఖర్చు చేయడం అనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వివరించినట్లుగా, సొంత గుండెను లేదా కాలేయాన్ని కోసుకోవడంతో సమానం. ఏదేమైనప్పటికీ, వారు ఇలా వ్రాసారు: ఆ మహిళ సంవత్సరానికి వక్ఫ్-ఎ-జదీద్ చందాగా 400 షిల్లింగులను వాగ్దానం చేసింది, తన వద్ద అంత డబ్బు మాత్రమే ఉన్నదని చెబుతూ దానిని పూర్తిగా చెల్లించింది. ఇక నా వద్ద ఏమి లేదు, నా వద్ద ఉన్న మొత్తాన్ని చెల్లించాను అని తెల్పింది. కానీ సర్వశక్తిమంతుడైన దేవుడు ఎలా స్పందించాడో చూడండి. అల్లాహ్ ఇలా తెలిపాడు: "మీరు ఊహించని మూలాల నుండి నేను జీవనోపాధిని ప్రసాదిస్తాను." సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెను ఒట్టి చేతులతో వదిలిపెట్టలేదు. తనకు ఇక ఏమీ మిగలలేదని ఆమె చెప్పినప్పుడు, సర్వశక్తిమంతుడైన దేవుడు, "నిన్ను ఏమీ లేకుండా వదిలిపెట్టను" అని ప్రకటించాడు. కొన్ని రోజుల తరువాత, ఆమె తన కుమార్తె నుండి మొత్తం 1400 షిల్లింగుల సొమ్మును అందుకుంది. ఆ సొమ్మునుండి చందా చెల్లించిన తరువాత మిగిలిన నగదును తమ వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేయాలని కోరుతూ ఆమె ఒక లేఖను కూడా జతచేసింది. ఆ తర్వాత, ఆమె అల్లుడు ఫోన్ చేశాడు. అక్కడ పెళ్లి తర్వాత కన్యాశుల్కం (మెహర్ డబ్బు) ను అమ్మాయి తల్లిదండ్రులకు ఇచ్చే ఆచారం ఉంది. అందువల్ల, అతను ఆమెకు 90,000 షిల్లింగుల విలువైన రెండు ఆవులను పంపాడు. అంతే కాదు. మరల ఇలా తెల్పినది: తాను కేవలం 400 షిల్లింగులు మాత్రమే చందాగా ఇచ్చానని, కానీ దానికి ప్రతిఫలంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అసాధారణమైన, అద్భుతమైన రీతులలో తనను ఆశీర్వదించాడు. తాను ఏమాత్రం ఊహించని చోట్ల నుండి అనుగ్రహించాడని, అల్లాహ్ ఆమెను ఆశీర్వదించాడని, ఆ తర్వాత, ఏ మాత్రం ఊహించని విధంగా, ఆమె తన పిల్లలు మరియు కుటుంబ సభ్యుల నుండి నగదు, బహుమతులు, అంటే వివిధ ఇతర అవసరమైన వస్తువులను కూడ అందుకున్నదని తెల్పింది. ఇందుకు ఆమె సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఇది చందాల ఆశీర్వాదాల ఫలితమేనన్న దృఢమైన విశ్వాసంగా తన విశ్వాసాన్ని మార్చిందని వివరించింది.

చందాలు చెల్లించడం వలన అల్లాహ్ అనుగ్రహాలు కురుస్తుంటాయి. పైగా అల్లాహ్ తాలా అనుగ్రహాలను, ఆశీర్వాదాలను చూడడం వలన ప్రజల విశ్వాసం కూడ పెరుగుతుంది.

గనికినాకరీ ఆఫ్రికాలోని మరొక దేశం. అక్కడి మిషనరీ రాసిన దాని ప్రకారం, కుండ్యా ప్రాంతంలోని ఒక గ్రామంలోని ఒక మహిళ 1,50,000 ఫ్రాంకులను చందాగా చెల్లిస్తానని వాగ్దానం చేసింది. ఇది పెద్ద మొత్తంగా అనిపించినప్పటికీ, అక్కడి కరెన్సీకి చాలా తక్కువ విలువ ఉంటుంది, కాబట్టి ఇది

వాస్తవానికి ఒక చిన్న మొత్తమే. ఏదేమైనప్పటికీ, సంవత్సరం చివరలో, ప్రజల నుండి చందాలు సేకరించడానికి మన స్థానిక మిషనరీ ఆమె గ్రామానికి వెళ్ళాడని ఆయన రాశారు. ఆయన అక్కడికి చేరుకునేసరికి, ఆమె కూరగాయలు అమ్మడానికి సంతకు వెళ్లింది. సమయం తక్కువగా ఉన్నందున, ఆ స్థానిక మిషనరీ ఆమెను కలవడానికి సంతకు వెళ్ళాడు. ఆమె చేసిన వాగ్దానం ఇంకా చెల్లించాల్సి ఉందని ఆయన ఆమెకు గుర్తు చేశాడు. ఆ స్త్రీ తన గొంతులో చాలా బాధతో, ఈ సమయంలో తన వాగ్దానాన్ని నెరవేర్చడానికి తన దగ్గర ఏమీ లేదని చెప్పింది. అంతేగాకా ఆ స్త్రీ, ప్రస్తుతానికి మీరు వెళ్ళండి, తాను తప్పకుండా తన వాగ్దానాన్ని నెరవేరుస్తానని ఆ స్థానిక మిషనరీతో చెప్పింది. ఇప్పుడు చూడండి, ఇస్లాంలో చేరి అహ్మదీగా మారిన ఈ స్త్రీ విశ్వాసం ఎంతగా అభివృద్ధి చెందిందో. తన దగ్గర ఏమీ లేదని చెప్పి ఆ వ్యక్తిని వెళ్ళిపొమ్మని చెప్పి ఆమె తన కర్తవ్యం నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించ లేదు. దానికి బదులుగా, ఆమె ఇలా చెప్పింది, "ఈ క్షణంలో నా దగ్గర ఏమీ లేదు, కానీ నేను వీలైనంత త్వరగా ఏదైనా ఏర్పాటు చేసి ఆ మొత్తాన్ని మీకు ఇస్తాను." అని తెల్పింది. ఏది ఏమైనప్పటికీ, మన స్థానిక మిషనరీ తర్వాతి పట్టణంలో వసూలు చేయడానికి వెళ్ళాడు. అక్కడ పని పూర్తయ్యాక, ఆయన ఈ పట్టణానికి తిరిగి వచ్చి ఆ స్త్రీ దగ్గరకు వెళ్ళాడు. ఆమె ఆయనకు లక్ష రూపాయలు ఇచ్చి, ఇది తన రోజంతా సంపాదించిన డబ్బు అని, దీనిని సర్వశక్తిమంతుడైన దేవుని మార్గంలో ఖర్చు చేస్తున్నానని తెల్పింది. కొన్ని రోజులుగా ఇంట్లో ప్రత్యేకంగా ఏ ఆహారమూ వండలేదని, గడిచిన చాలా రోజులుగా పిల్లలు చాలా సాదాసీదా ఆహారాన్నే తింటున్నారని ఆమె వివరించింది. ఈ రోజు తాను సంపాదించిన డబ్బుతో తన పిల్లలకు ఏదైనా ప్రత్యేకంగా వండాలని ఆమె ఆశించింది, కానీ ఆమె ఆ ముఅల్లిమ్‌తో ఇలా చెప్పింది, "మీరు కూడా వివరించినట్లుగా, మరియు నేను కూడా అనుభవించినట్లుగా, మనం ప్రేమించే దాని నుండి ఖర్చు చేసిన సంపద ఎన్నడూ వృధా కాదు. సర్వశక్తిమంతుడైన దేవుడు తన సేవకులకు వారు ఊహించని మార్గాల నుండి కూడా జీవనోపాధిని కల్పిస్తాడు. నేను కూడా సరిగ్గా ఇదే విషయాన్ని మనసులో పెట్టుకున్నాను. నా త్యాగం ఖచ్చితంగా వృధా కాదు, అందుకే ఈ రోజు ఇదంతా మీకు ఇస్తున్నాను." అని తెల్పింది. ఆ మహిళకు ఫోన్ కాల్ వచ్చినప్పుడు తాను ఇంకా అక్కడే నిలబడి ఉన్నానని ఆ స్థానిక మిషనరీ గుర్తుచేసుకున్నాడు. అది ఆమె కొడుకు నుండి వచ్చిన కాల్. అతను ఇలా అన్నాడు, "నేను మీకు కొన్ని వస్తువులు అప్పగించాలి. దయచేసి, మీరు నన్ను ఫలానా చోట కలుసుకుని నా నుండి వాటిని తీసుకుంటారా?" అని అడిగాడు. ఆ మహిళ తన కొడుకును కలవడానికి వెళ్ళింది, మరియు అతను ఆమెకు ఆమె ఇంటి ఖర్చుల కోసం ఇది ఇస్తున్నానని చెబుతూ, అతను 500,000 ఫ్రాంకులు ఇచ్చాడు. ఆ మహిళ ఆనందంతో తిరిగి వచ్చి, జరిగినదంతా వివరించడం మొదలుపెట్టగానే ఆమె ఫోన్ మళ్ళీ మోగింది. ఆ ఫోన్ కాల్ చేసింది ఆమె మరో కొడుకు. అతను వేరే ఊరిలో నివసిస్తున్నాడు, కానీ దగ్గర్లోనే ఉన్నాడు. తాను కేవలం దారిలో వెళ్తున్నందున ఆమె దగ్గరకు రాలేకపోతున్నానని వివరించాడు. అందుకే, ఆమె కోసం తన దగ్గర ఒక బహుమతి ఉందని చెప్పి, తన దగ్గరకు రమ్మని కోరాడు. ఆమె అతని దగ్గరకు వెళ్ళినప్పుడు, అతను కూడా తన తల్లికి ఇంటి ఖర్చుల కోసం అని చెప్పి, 300,000 ఫ్రాంకులు ఇచ్చాడు. ఆమె తిరిగి వచ్చి, ఇలా వివరించడం మొదలుపెట్టింది: "నేను చూసిన ఈ శుభములు కేవలం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహం మాత్రమే కాదు, ఇది నా విశ్వాసాన్ని ఉన్నతీకరించడానికి మరియు ఆయన జమాత్ మార్గంలో ఖర్చు చేసినందుకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నన్ను ఆశీర్వదించాడనే నా నమ్మకాన్ని బలపరచడానికి ఒక సాధనం. ఈ జమాత్ నిజమైనదని ఇది నాకు నిరూపించింది. (ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌యే స్వయంగా ప్రజల విశ్వాసాన్ని బలపరుస్తాడు)," మరియు మనం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో చేస్తున్న త్యాగాలు నిశ్చయంగా ఆయన ఆమోదాన్ని పొందుతున్నాయని ఆమె చెప్పింది. ఆమె ఇలా తెల్పింది: "నేను దైవ మార్గంలో లక్ష రూపాయలు ఖర్చు చేశాను; కానీ ఆయన దానిని నాకు అనేక రెట్లు వృద్ధి చేసి తిరిగి ఇచ్చాడు."

అలాగే, కజకిస్తాన్‌లోని 'అక్టొ' అనే గ్రామానికి చెందిన అలీ బేగ్ సాహిబ్ అనే ఒక నిష్ఠాపరుడైన సభ్యుని గురించిన వృత్తాంతం కూడా ఉంది. ఆయన చందాలు చెల్లించడంలో అత్యంత క్రమబద్ధత పాటిస్తారు, ప్రతి నెలా సమయానికి చెల్లింపులు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. అయితే కొంతకాలం పాటు, క్లిష్ట పరిస్థితుల కారణంగా, ఆయన ఆర్థిక విరాళాలు చెల్లించలేకపోయారు. చందా ఆమ్ మరియు 'వక్ఫ్-ఎ-జదీద్'కు సంబంధించిన ఆర్థిక సంవత్సరం ముగిసేంత వరకు ఈ పరిస్థితి కొనసాగింది; అప్పటికి కూడా ఆయన ఎటువంటి చెల్లింపులూ చేయలేకపోయారు. ఆయన తీవ్రమైన ఆందోళనకు గురయ్యారు. ఒక రోజు జుమా నమాజ్ అనంతరం, ఆయన తన పరిస్థితిని వివరిస్తూ , తనకు భారీ మొత్తంలో అప్పులు పేరుకుపోవడం వల్ల బ్యాంకులు తన ఖాతాలను మూసివేశాయని, ఆ కారణంగానే తాను తన చందాలను చెల్లించలేకపోయానని తెలియజేశారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కృప తనపై అవతరించాలని తాను ప్రార్థిస్తూ ఉన్నానని ఆయన చెప్పారు. ఒక రోజు, తాను పనిచేస్తున్న సంస్థలోని ఒక సీనియర్ అధికారి తనకు భారీ మొత్తంలో బోనస్ ఇచ్చారని మరల ఆయన పేర్కొన్నారు. ఆ బోనస్ కోసం వారు గత ఒక సంవత్సరంగా ఎదురు చూస్తున్నారు, కానీ అది నిజంగా తమ చేతికి అందుతుందనే ఆశ వారికి సన్నగిల్లింది. అల్లాహ్ కృప వల్ల, ఆ బోనస్ సహాయంతో ఆయన తన అప్పులన్నింటినీ తీర్చగలిగారు మరియు చందాల విషయంలో తాను చేసిన వాగ్దానాలను నెరవేర్చగలిగారు. తాను చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడానికే ఇదంతా జరిగిందని తనకు పూర్తి నమ్మకం ఉందని అలీ బేగ్ సాహిబ్ రాశారు.

సర్వశక్తిమంతుడైన దేవుడు తన వద్ద ఎవరి అప్పునూ ఉంచుకోడని, పైగా ఆ వ్యక్తిని ఊహించని రీతిలో ఆశీర్వదిస్తాడని తెలిపే మరొక సంఘటన ఆస్ట్రేలియా నుండి వచ్చింది; అక్కడి అమీర్ జమాత్ తన అనుభవాన్ని పంచుకున్నారు. వివిధ దేశాల నుండి ఇటువంటి సంఘటనలు అనేకంగా ఉన్నాయి, కానీ అవన్నీ చాలా వరకు ఒకే పోలికను కలిగి ఉన్నాయి. అమీర్ జమాత్ ఇలా వ్రాసారు: గోల్డ్ కోస్ట్ ప్రాంతానికి చెందిన ఒక సభ్యుడు, తాన1000 రూపాయల చందా వాగ్దానాన్ని అప్పటికే నెరవేర్చాడు. కాని చందా యొక్క ప్రాముఖ్యతను ఆ సభ్యుడి దృష్టికి తీసుకువచ్చి, తన చందా మొత్తాన్ని పెంచమని కోరాను. సాధారణంగా, అత్యంత సంపన్నులేగాకా, కొంతమేర ఆర్థిక స్తోమత కలిగిన వారు కూడా తరచుగా చేయాల్సిన రీతిలో త్యాగాలు చేయరు. కానీ, ఈ వ్యక్తిలాగే త్యాగాలు చేసే కొందరు వ్యక్తులు కూడా ఉంటారు. మరల ఇలా తెలిపారు. పేద సభ్యులు చేసే త్యాగాలతో పోల్చదగినంత గొప్ప ప్రమాణంలో వారు త్యాగాలు చేయలేక పోయినప్పటికీ, వారు కూడా మంచి త్యాగాలనే చేస్తారు. ఏది ఏమైనప్పటికీ, సాపేక్షంగా మెరుగైన ఆర్థిక పరిస్థితుల్లో జీవిస్తూ కూడా త్యాగాలు చేసే వ్యక్తుల నుండి ఒక ఉదాహరణను నేను ఇప్పుడు వివరిస్తున్నాను. ఈ వ్యక్తి 1000 రూపాయల చందా ఇస్తానని వాగ్దానం చేసి, ఆ మొత్తాన్ని అప్పటికే చెల్లించి ఉన్నారు. ఆ మొత్తాన్ని పెంచమని కోరినప్పుడు, ఆయన ఇంతకు ముందు ఇచ్చిన వెయ్యి డాలర్లకు అదనంగా మరో 6000 డాలర్లను చందాగా ఇచ్చారు; తద్వారా ఆయన మొత్తం చందా 7000కు చేరింది. సరిగ్గా మరుసటి రోజే, ఆయన ఫోన్ చేసి ఒక విషయం తెలియజేశారు: తన భార్యకు ఆమె బీమా సంస్థ నుండి ఒక ఫోన్ కాల్ వచ్చిందట. కొంతకాలంగా ప్రాసెసింగ్‌లో ఉన్న ఒక బీమా క్లెయిమ్ గురించి, అసలు తమకు దాని ఉనికే తెలియకపోయినప్పటికీ, ఆ క్లెయిమ్ కింద తమకు వి12,000 మొత్తం వాపసు రాబోతోందని ఆ సంస్థ వారు తెలియ జేశారట. తాను 6,000 డాలర్ల విరాళం ఇచ్చానని, కేవలం రెండు రోజుల వ్యవధిలోనే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆ మొత్తాన్ని రెట్టింపు చేసి తనకు తిరిగి ఇచ్చాడని, పైగా తనకు ఏమాత్రం ఆశ లేని ఒక మార్గం ద్వారా ఆయన ఆ ధనాన్ని ప్రసాదించాడని ఆయన తెలిపాడు.

అనంతరం, గినియా-బసావు మిషనరీ, అనుకోని రీతిలో లభించిన అల్లాహ్ సహాయాన్ని వివరిస్తూ ఒక సంఘటనను తెలియజేశారు. అబూ థానియా సాహిబ్ అనే ఒక నిష్ఠాపరుడైన అహ్మదీ విదేశాలలో నివసిస్తున్నారని ఆయన రాశారు. ఆయనకు చాలా కాలంగా తగిన ఉద్యోగం లభించకపోవడంతో, దాని ఫలితంగా ఆయన తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇంటికి దూరంగా, ఉద్యోగం లేకుండా, ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్న వ్యక్తి పరిస్థితిని ఎవరైనా సులభంగా ఊహించవచ్చు. అటువంటి సమయంలో, ఒకరి చేతికి ఏదైనా సంపద వస్తే, అది వారికి అత్యంత ప్రియమైనదిగా మారుతుంది మరియు వారు దానిని తమ కోసమే ఖర్చు చేస్తారు. అయినప్పటికీ, ఈ నిష్కపటమైన వ్యక్తుల స్థితిని గమనించండి. అదే సమయంలో జమాత్ వారు చందా విజ్ఞప్తిని ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తికి స్పందించి, అబూ థానియా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో త్యాగం చేసి, తన వద్ద ఉన్నదంతా ఇచ్చేశారు. ఆ సమయంలో అతని వద్ద చెప్పుకోదగ్గ మొత్తం ఏమీ లేనప్పటికీ, మరియు అతని వద్ద ఉన్నదంతా అతనికి అత్యంత ప్రియమైన దైనప్పటికీ, అతను దానిని అల్లాహ్ మార్గంలో ఇచ్చేశారు. ఏది ఏమైనప్పటికీ, ఆ తర్వాత కొద్ది కాలానికే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని త్యాగాన్ని స్వీకరించాడు. చందా చెల్లించిన వారం కూడా గడవక ముందే, ఎలాంటి ఇంటర్వ్యూ లేకుండానే ఉద్యోగంలోకి తీసుకుంటున్నట్లు ఒక కంపెనీ నుండి అతనికి టెలిఫోన్ కాల్ వచ్చింది. అతను అప్పటికే దరఖాస్తు సమర్పించాడు, కానీ వారు ఇంటర్వ్యూ అవసరం లేదని, వచ్చి పని ప్రారంభించమని చెప్పారు. చేసిన త్యాగానికి లభించిన ఆశీర్వాదం ఇదే నని అబూ థానియా సాహిబ్ వివరిస్తారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో మరియు ఆయన సహాయ వాగ్దానానికి ఆచరణాత్మక నెరవేర్పుగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనేక రెట్లు తిరిగి ప్రసాదిస్తాడు, మరియు ఆయన దానిని తాను కనీసం ఊహించని విధంగా అనూహ్యంగా ప్రసాదించాడు.

రష్యా మిషనరీ-ఇన్-ఛార్జ్ గారు ఇలా వ్రాసారు. ఇక్రమ్ జాన్ సాహిబ్ ఒక నిష్కపటమైన సభ్యుడు. ఆయన పేర్కొన్న దాని ప్రకారం, గత నెలలో అతను తన చందాను పంపాడు మరియు గత రెండు నెలలుగా తన చందాను చెల్లించలేక పోయానని, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో త్యాగం చేసే అవకాశం కోల్పోయినందుకు చాలా బాధపడ్డానని చాలా ఆవేదనతో తెలియజేశాడు. గమనించండి, వీరు మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న కొత్త అహ్మదీయులు, అయినప్పటికీ ఆర్థిక త్యాగాలు చేయాలనే వారి తపన ఎంత గాఢమైనదో! ఎందుకంటే ఈ త్యాగాల ద్వారానే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆశీస్సులు తమపై కురుస్తాయని వారు దృఢంగా విశ్వసిస్తున్నారు. నేను చాలా ఎక్కువగా దుఆలు

చేసే వాడిని" అని అతను తెలిపాడు. ప్రజలు తమ వ్యాపారాల కోసం దుఆలు చేస్తుంటారు. కానీ అతనికి సంపద గురించి ఏమైనా చింతన ఉంటే, అది కేవలం తన చందా చెల్లించడం కోసమే మాత్రమే. అతను ఇంకా ఇలా తెలిపాడు, "ఈ పవిత్రమైన అవకాశాన్ని నేను కోల్పోకుండా, అల్లాహ్ మార్గంలో త్యాగం చేసే అవకాశం నాకు దూరం కాకుండా ఉండేలా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నాకు సహాయం చేయాలని నేను తీవ్రంగా దుఆ చేశాను." ఒక రోజు, ఆఫీసుకు వెళ్లే దారిలో, తన జీతం త్వరగా అందాలని అతను మళ్ళీ దేవుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించాడు. (అక్కడి పరిస్థితులు ఏమిటంటే, కొన్నిసార్లు జీతాలు తరచుగా ఆలస్యం అవుతాయి.) అతను తన చందా చెల్లించగలగడం కోసం ప్రార్థించాడు. అతను ఆఫీసుకు చేరుకున్నప్పుడు, అదే రోజు అనుకోకుండా తన జీతం అందిందని అతను తెలిపాడు. అతను వెంటనే తన చందా చెల్లించి, త్యాగం చేసే అవకాశం తనకు దూరం కానందుకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

భారతదేశంలోని వక్ఫ్-ఎ-జదీద్ ఇన్‌స్పెక్టర్ ఇలా వ్రాశారు: ఒక జమాత్‌లో వారు సందర్శించిన ఒక వ్యక్తి వద్ద, అతని వక్ఫ్-ఎ-జదీద్ చందా కోసం రూ. 16,000 బకాయి ఉంది. అతను ఒక నిర్దిష్ట విషయం కోసం అవసరమైన వాయిదా చెల్లించవలసి ఉంది, దానికోసం అతను ఈ మొత్తాన్ని పక్కన పెట్టాడు. వారు వచ్చినప్పుడు, అతను ఇలా అన్నాడు, "నేను చెల్లించవలసిన వాయిదా ఎలాగోలా సర్దుబాటు చేయబడుతుంది; నేను దానిని తరువాత చెల్లిస్తాను. నా చందా బకాయి ఉంది మరియు మీరు నా వద్దకు వచ్చారు కాబట్టి, నేను ముందుగా మీకు బకాయి ఉన్న చందాను చెల్లిస్తాను." వారు అతనితో, మీరు కష్ట పరిస్థితులలో ఉన్నారు, కావున ఇప్పుడు సగం చెల్లించి, మిగిలినది తరువాత చెల్లించమని చెప్పారు. దానికి అతను ఇలా బదులిచ్చాడు, "మనం ముందుగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు చెల్లించవలసినది చెల్లించాలి; మిగిలిన విషయాల విషయానికొస్తే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్, ఇన్షా-అల్లాహ్, మంచి ఏర్పాట్లు చేస్తాడు. నేను ధర్మబద్ధంగా ప్రవర్తించి, అల్లాహ్‌పై నమ్మకం ఉంచితే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మంచి మార్గాలను సృష్టిస్తాడు." ఆ తర్వాత, కొంత కాలంగా నిలిపి వేసిన, మరియు తాను అంత త్వరగా అందుకుంటానని ఊహించని కొంత డబ్బు అకస్మాత్తుగా విడుదల చేయబడిందని అతను టెలిఫోన్ ద్వారా వారికి తెలియజేశాడు. ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్, చందా యొక్క అనుగ్రహం ద్వారా, అతని అవసరాలన్నింటినీ తీర్చాడు. అతను ఇలా అన్నాడు, "నా విశ్వాసం కూడా బలపడింది, మరియు త్యాగాలు చేసే వారిని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎలా చూస్తాడో నేను ప్రత్యక్షంగా చూశాను."

గ్వాడెలోప్ దక్షిణ అమెరికాలోని ఒక దేశం. అక్కడ జెర్మీ డెడాన్స్ అనే ఒక యువ నూతన అహ్మదీ ఉన్నారు. ఆయన వయస్సు 28 సంవత్సరాలు, ఇంకా విద్యార్థిగానే ఉన్నారు. తన చదువుతో పాటు, ఆయన పార్ట్ టైం ఉద్యోగం కూడా చేస్తుంటారు. అది ఒక పేద దేశం. ఆయనకు 'వక్ఫ్-ఎ-జదీద్' యొక్క ప్రాముఖ్యత మరియు శుభముల గురించి తెలియజేయబడింది. సాధారణంగా, నూతన అహ్మదీలలో 'చందా' (ఆర్థిక విరాళం) ఇచ్చే అలవాటును పెంపొందించడానికి, వారిని 'వక్ఫ్-ఎ-జదీద్' మరియు 'తహ్‌రీక్-ఎ-జదీద్' పథకాలలో చేర్చాలని, ఈ విషయంలో వారిని ప్రోత్సహించాలని చెప్పబడుతుంది. తదనుగుణంగా, ఆయనకు ఈ విషయం తెలియజేసినప్పుడు, ఆయన ఇలా అన్నారు: "దీనిలో పాల్గొనాలనే కోరిక నాకు ఉంది, కానీ ప్రస్తుతం నా చేతిలో అసలు డబ్బు లేదు; కనీసం ఈ నెల ఎలా గడుస్తుందో కూడా నాకు తెలియడం లేదు." ఇటువంటి పరిస్థితుల్లో, చేతిలో ఏమీ లేనప్పుడు, అసలు ఆ నెల ఎలా గడుస్తుందో కూడా తెలియని స్థితిలో ఒక మంచి పని చేయాలనే కోరికను మనసులో నిలుపుకోవడం చాలా కష్టమైన విషయం. ఇటువంటి సందర్భాలలో, ఒక వ్యక్తికి ఏదైనా డబ్బు లభించినప్పుడు, సాధారణంగా ఎవరైనా సరే ముందుగా ఆ డబ్బును తమ సొంత అవసరాలకే ఖర్చు చేసుకుంటారు. కానీ అహ్మదీయత్‌ను స్వీకరించిన తర్వాత, ఈ వ్యక్తుల ప్రవర్తన ఎంతో విశేషంగా మారిపోతుంది. ఆ మిషనరీ ఆయనతో ఇలా అన్నారు: "మీరు ఒక విద్యార్థి కదా; మీరు మరీ భారీ త్యాగం చేయాల్సిన అవసరం లేదు. మీ స్తోమతను బట్టి, మీరు ఒకటి లేదా రెండు యూరోలు అయినా ఇవ్వవచ్చు. అల్లాహ్ తఆలా, వ్యక్తుల సంకల్పాలను (నియత్‌లను) బట్టి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు." ఆ యువకుడు ఇలా తెలిపాడు. ఒక వారం తర్వాత, ఆయన మిషన్ హౌస్‌కు వచ్చి, 'వక్ఫ్-ఎ-జదీద్' చందా కింద 160 యూరోలను చెల్లించారు. ఆయన ఇలా అన్నారు: "ఏ వారంలో అయితే నేను 'వక్ఫ్-ఎ-జదీద్' త్యాగం చేయాలని సంకల్పించుకున్నానో, సరిగ్గా ఆ వారంలోనే అల్లాహ్ తఆలా నా పరిస్థితులలో అద్భుతమైన ఆశీర్వాదాలను నింపాడు. నేను పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్న చోట, నాకు జీతం రావాల్సిన గడువు కంటే ముందే జీతం ఇచ్చారు; అంతేకాకుండా, ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండానే, సాధారణంగా ఇచ్చే దానికంటే ఎక్కువ డబ్బును నాకు ఇచ్చారు. వారు నాకు ఎందుకు ఎక్కువ ఇచ్చారో నాకే అర్థం కాలేదు." కొన్ని రోజుల తర్వాత, మరొక అసాధారణ సంఘటన జరిగిందని ఆయన మళ్ళీ వచ్చి తెలియజేశారని ఆ మిషనరీ వివరించారు. ఆయన ఇలా అన్నారు: "నేను 160 యూరోలు చెల్లించిన రోజున, ఇంకా ఎక్కువ ఇవ్వాలని నేను కోరుకున్నాను, కానీ నా వద్ద అందుకు తగిన ఆర్థిక స్తోమత లేదు. అయితే, ఆ చందా చెల్లించిన కేవలం కొన్ని రోజులకే, నాకు అనుకోకుండా ఒక గణనీయమైన మొత్తం లభించింది. ఒక శిక్షణా కేంద్రం నుండి నాకు కొంత డబ్బు రావాల్సి ఉంది; ఎన్నిసార్లు అభ్యర్థించినప్పటికీ, ఆ డబ్బును పొందడం నాకు సాధ్యపడలేదు. అయినప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్, ఆ చందా యొక్క బర్కత్ (శుభప్రభావం) ద్వారా, ఆ మొత్తాన్ని కూడా నేను పొందేలా అనుగ్రహించాడు." తదనుగుణంగా, ఆయన 'వక్ఫ్-ఎ-జదీద్' నిమిత్తం అదనంగా మరో 140 యూరోలను చెల్లించారు. ఒకవైపు, తనకు తానుగా కనీసం ఆహారం సమకూర్చుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్న స్థితిలో ఆయన ఉన్నారు; మరోవైపు మాత్రం, ఆయన 300 యూరోలను చందాగా సమర్పించగలిగారు.

అదే విధంగా, ఇటువంటి సంఘటనలు మరెన్నో ఉన్నాయి. కొందరు వ్యక్తులు అత్యంత అద్భుతమైన రీతిలో ధనరాశులను పొందారు.

కిర్గిజిస్తాన్ జమాత్ నుండి, యులియా గోవనోవా సాహిబా ఇలా తెలిపారు: "నేను పనిచేసే చోట, నా జీతం పెంచడం సాధ్యమేనా అని నేను అడిగాను. అది కేవలం బోనస్ రూపంలో మాత్రమే సాధ్యమని, అయితే ఆ బోనస్ ఎంత ఉంటుందో కచ్చితంగా తెలియదని వారు నాకు తెలియజేశారు." ఆమె ఇంకా ఇలా తెలిపారు, "ఏది ఏమైనప్పటికీ, అక్టోబర్ నెలలో నా జీతంలో కొంత భాగాన్ని నేను స్వీకరించగానే, మేము అనేక వ్యక్తిగత ఖర్చులు కలిగి ఉన్నప్పటికీ, నేను చేసిన మొట్ట మొదటి పని నా 'వక్ఫ్-ఎ-జదీద్' చందాను చెల్లించడమే." ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాగ్దానానికి ఒక నిదర్శనం; నిజానికి, ఇదే త్యాగసారము, మరియు అల్లాహ్ వాగ్దానానికి ఒక చిహ్నం కూడా: అదేమిటంటే, తనకు అత్యంత ప్రియమైన దానిని అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయడం. "ఆ సమయంలో, ఆ ధనరాశి నాకు అత్యంత ప్రియమైనదిగా అనిపించింది, ఎందుకంటే నాకు దాని అవసరం చాలా ఉంది మరియు అనేక ఖర్చులు ఉన్నాయి. అయినప్పటికీ, నా దృష్టిలో, జమాత్‌కు నేను చేసిన వాగ్దానాన్ని (ప్రతిజ్ఞను) ముందుగా నెరవేర్చడం అత్యంత ఆవశ్యకం." సరిగ్గా అదే నెల చివరలో, ఆమె జీతం 40% పెంచబడిందని, అంతేకాకుండా, ఆమె పని నాణ్యత ఆధారంగా అదనపు బోనస్‌ను కూడా పొందవచ్చని ఆమెకు తెలియజేశారు. "నేను ఎంతగానో ఆశ్చర్యపోయాను, ఎందుకంటే నా జీతం ఇంత భారీ మొత్తంలో పెరుగుతుందని నాకు కనీస అంచనా కూడా లేదు. కేవలం ఒక రోజు ముందు మాత్రమే, నా ఖర్చులను లెక్కించుకుంటున్నప్పుడు, సుమారుగా ఇదే మొత్తానికి సమానమైన అదనపు ధనం నాకు అవసరమని నేను గ్రహించాను. నేను అప్పటికే నా 'వక్ఫ్-ఎ-జదీద్' చందాను చెల్లించి ఉన్నాను, కానీ ఆ ఖర్చులలో ఏర్పడిన లోటు ఈ జీతపు పెంపు ద్వారా భర్తీ చేయబడింది." ఆమె ఇలా పేర్కొన్నారు, "నేను అల్లాహ్‌కు అత్యంత కృతజ్ఞురాలిని, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నాకు ప్రసాదించిన ఈ అసాధారణమైన, ఊహించని అనుగ్రహం కేవలం 'చందా' చెల్లించడం వల్ల కలిగిన ఆశీర్వాదాల ఫలితమేనని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను." వారు మరల ఇలా తెలిపారు. "నేను మరొక విషయాన్ని కూడా ప్రస్తావిస్తాను. నేను కొంతకాలంగా నడుపుతున్న ఒక వ్యాపారం నాకు ఉండేది, కానీ అందులో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. అయితే, ఈ సంవత్సరం నవంబర్ నెలలో నేను నా వాగ్దానాన్ని (ప్రతిజ్ఞను) నెరవేర్చిన తర్వాత ఆ వాగ్దానాన్ని పూర్తి చేసిన పిమ్మట, డిసెంబర్ నెలలో, ఆ వ్యాపారం నుండి వచ్చిన లాభం రెట్టింపు అయ్యింది."

అదే విధంగా, ఇండోనేషియాలోని బాండుంగ్ జమాత్‌కు చెందిన రహమా సాహిబా అనే ఒక సభ్యురాలు కూడా ఉన్నారు. ఆమె ఇండోనేషియా జాతీయ మీడియాతో అనుబంధం ఉన్న ఒక ఫ్రీలాన్స్ రచయిత్రి మరియు మంచి విద్యావంతురాలు. ఈ పని ద్వారానే తన వ్యక్తిగత అవసరాలు తీరుతున్నాయని ఆమె చెబుతున్నారు. ఈ సంవత్సరం, ఆమె కొన్ని వ్యాసాలు తిరస్కరించబడటం మరియు ఆమె పుస్తకాల అమ్మకాలు సరిగా లేకపోవడం వల్ల, ఆమె వక్ఫ్-ఎ-జదీద్ కోసం తాను చేసిన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయారు. ఫలితంగా, ఆమె తీవ్రమైన ఆందోళన మరియు ఆవేదనకు గురయ్యారు. అల్లాహ్‌పై నమ్మకం ఉంచి, ఆమె తన వ్యక్తిగత పొదుపు నుండి మిగిలిన మొత్తంలో కొంత చెల్లించి, "ఓ అల్లాహ్!, అంతా నీదే. నా ఖర్చులు ఎలా తీరతాయోనన్న ఈ ఆందోళనను నా హృదయం నుండి తొలగించు" అని ప్రార్థించాను. నమాజ్ చేసిన తర్వాత ఆమె తన చాపను కూడా మడవకముందే, ఒక స్నేహితురాలి నుండి ఫోన్ కాల్ వచ్చింది, ఆమెకు అనువాదంలో అత్యవసరంగా సహాయం కావాలని కోరిందని ఆమె తెలిపారు. ఆ పని పూర్తయిన తర్వాత, ఆ స్నేహితురాలు ఆమెకు ఒక కవరు ఇచ్చారు, అందులో వక్ఫ్-ఎ-జదీద్ కోసం ఆమె చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడానికి అవసరమైన మొత్తానికి సరిగ్గా సమానమైన డబ్బు ఉంది. ఆమె వెంటనే ఆ మొత్తాన్ని వక్ఫ్-ఎ-జదీద్ కోసం చెల్లించారు. ఆ తర్వాత, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన అనుగ్రహాన్ని కురిపించిన తీరు వల్ల, ఆమె పుస్తకం అంతర్జాతీయ స్థాయిలో ఆమోదం పొందిందని తెలియజేస్తూ ఆమె సంపాదకుడి నుండి ఆమెకు ఒక సందేశం అందింది. గతంలో పొందే 10 శాతానికి బదులుగా, ఆమె ఇప్పుడు 30 శాతం రాయల్టీని అందుకోనుంది. అంతేకాకుండా, ఆమె చేసిన త్యాగం ఆశీస్సుల ద్వారా, అసాధ్యంగా కనిపించిన ఆమె కుమారుడికి వైద్య కళాశాలలో ప్రవేశం లభించేందుకు కూడా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గం సుగమం చేశాడు.

ఆమె తన ఆదాయం నుండి మొదటగా చందాను పక్కన పెట్టడం ప్రారంభించినప్పటి నుండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయంగా ఆమె ప్రాపంచిక వ్యవహారాలన్నింటినీ పరిష్కరిస్తూనే ఉన్నాడని, ఇది తన వ్యక్తిగత అనుభవమని ఆమె పేర్కొంది. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క వాగ్దానం, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దానిని ఈ విధంగానే నెరవేరుస్తాడు.

నేను కొన్ని వివరాలను వదిలివేసి, ఇప్పుడు వివిధ జమాత్‌ల నుండి వారి వసూళ్లకు సంబంధించి అందిన ఈ సంవత్సరం వక్ఫ్–ఎ–జదీద్ నివేదికల నుండి కొన్ని వివరాలను అందిస్తాను. నివేదికలు సంపూర్ణంగా లేనప్పటికీ, ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, ప్రత్యేకించి ఆఫ్రికాలో పూర్తి నివేదికలు అందడం సాధ్యం కానందున. అయినప్పటికీ, అందిన నివేదికలను సమర్పించడం జరుగుతుంది.

ఇది 'వక్ఫ్–ఎ–జదీద్' పథకం యొక్క 69వ సంవత్సరం; 68వ సంవత్సరం ఇప్పుడే ముగిసింది, మరియు కొత్త వక్ఫ్–ఎ–జదీద్ సంవత్సరం ఇప్పుడు ప్రారంభమైంది. సర్వశక్తిమంతుడైన దేవుని కృపతో, సభ్యులు మొత్తం 14.97 మిలియన్ పౌండ్ల త్యాగం చేశారు. ఇది దాదాపు 15 మిలియన్ పౌండ్లకు సమానం. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 1.3 మిలియన్ పౌండ్ల పెరుగుదల. సమస్త స్తుతులు అల్లాహ్‌కే చెందుతాయి. ఈ జాబితాలో కెనడా మరియు యు.కే వరుసగా మొదటి మరియు రెండవ స్థానాలను దక్కించుకున్నాయి. మొత్తం విరాళాల పరంగా యు.కే మొదటి స్థానాన్ని సాధించినప్పటికీ, కెనడా చాలా కృషి చేసి, ఈ సంవత్సరం రెండవ స్థానంలో నిలిచి యు.కేకి అత్యంత చేరువలో నిలిచింది. మూడవ స్థానంలో జర్మనీ ఉంది; ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా అమెరికా, భారతదేశం, ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్యానికి చెందిన ఒక జమాత్, ఇండోనేషియా, మధ్యప్రాచ్యానికి చెందిన మరొక జమాత్ నిలిచాయి, మరియు 10వ స్థానంలో బెల్జియం ఉంది.

మొత్తం సహకారం పరంగా ఆఫ్రికాలోని అగ్రగామి 10 దేశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఘనా, మారిషస్, బుర్కినా ఫాసో, టాంజానియా, నైజీరియా, లైబీరియా, గాంబియా, సిరా లియోన్, బెనిన్ మరియు మాలి.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, పాల్గొన్న వారి మొత్తం సంఖ్య 15 లక్షలకు పైగా ఉంది.

గణనీయమైన కృషి చేసిన దేశాలు: నైజీరియా, నైజర్, గాంబియా, గినిబసావు, కాంగో బరాజివెల్, ఐవరీ కోస్ట్, సెంట్రల్ ఆఫ్రికా మరియు కాంగో కిన్షాసా. ఈ జమాత్‌లు పాల్గొనేవారి సంఖ్యను పెంచడానికి గణనీయమైన కృషి చేశాయి.

మొత్తం సహకారం పరంగా, యూకేలోని అగ్రగామి 10 పెద్ద జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఇస్లామాబాద్, వోర్సెస్టర్ పార్క్, యాష్, వాల్సాల్, ఆల్డర్‌షాట్ సౌత్, ఫార్న్‌హామ్ నార్త్, బోర్డాన్, ఫార్న్‌హామ్ సౌత్, గిల్లింగ్‌హామ్ మరియు ఆల్డర్‌షాట్ నార్త్.

యునైటెడ్ కింగ్‌డమ్ (యు.కే)లోని మొదటి ఐదు ప్రాంతాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఇస్లామాబాద్, బైతుల్ ఫుతుహ్, ఫజల్ మసీదు, బైతుల్ ఎహ్సాన్ మరియు వెస్ట్ మిడ్లాండ్స్.

వక్ఫ్–ఎ–జదీద్ కోసం దఫ్తర్ అత్ఫాల్ వద్ద ప్రత్యేక రికార్డులు ఉన్నాయి, మరియు వాటి స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఆల్డర్‌షాట్ సౌత్, ఆల్డర్‌షాట్ నార్త్, బోర్డాన్, యాష్, చీమ్ సౌత్, ఫార్న్‌హామ్ సౌత్, ఇస్లామాబాద్, రోహాంప్టన్ వేల్, మిచామ్ పార్క్ మరియు వాల్సాల్.

మొత్తం ర్యాంకింగ్‌లో కెనడా రెండవ స్థానంలో ఉంది మరియు వారి అగ్రశ్రేణి జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

వాన్, పీస్ విలేజ్, కాల్గరీ, బ్రాంప్టన్ వెస్ట్, వాంకోవర్, టొరంటో వెస్ట్, మిస్సిసాగా, బ్రాంప్టన్ ఈస్ట్ మరియు టొరంటో.

కెనడాలోని 10 అతిపెద్ద జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

హామిల్టన్, ఎడ్మంటన్ వెస్ట్, హదీకా అహ్మద్, హామిల్టన్ మౌంటెన్, ఒట్టావా వెస్ట్, రెజీనా, ఐర్డ్రీ, ఇన్నిస్‌ఫిల్, వాడ్రూయిల్ మరియు సడ్‌బరీ.

అత్ఫాల్ నుండి సేకరించిన సమాచారం ప్రకారం, వాటి స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: వాన్, టొరంటో వెస్ట్, పీస్ విలేజ్, కాల్గరీ, బ్రాంప్టన్ వెస్ట్, బ్రాంప్టన్ ఈస్ట్, వాంకోవర్, మిస్సిసాగా మరియు టొరంటో.

అత్ఫాల్ (బాలల) చందా సేకరణలో అగ్రస్థానంలో నిలిచిన జమాత్‌ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: హదీకా అహ్మద్, లండన్ సౌత్, హమేల్టన్, అక్కడ కెనడాలో కూడ ఒక లండన్ ఉన్నది. మూడవ స్థానంలో హమేల్టన్. ఇన్నిస్‌ఫీల్, మోంట్రాల్ వెస్ట్, బైతుల్ ఎహ్సాన్, సస్కాటోన్ సౌత్ వెస్ట్, డుర్రహం ఈస్ట్, ఉడ్ స్టాక్, అబ్బోస్ ఫోర్డ్, బర్లింగ్‌టన్,

జర్మనీలోని అగ్రశ్రేణి ఐదు స్థానిక అమారత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

హంబర్గ్, ఫ్రాంక్‌ఫోర్ట్, వేజ్ బాదన్, రెడ్ స్టాడెట్, గ్రాస్ గ్రోవ్.

అగ్రస్థానంలో నిలిచిన 10 జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ఇంతకు ముందు 5 అగ్రశ్రేణి అమారత్‌లను ప్రస్తావించడం జరిగింది. ఇప్పుడు 10 జమాఅత్‌ల వివరాలు. రోడ్‌గావ్, నిదా, నువ్వేవీడ్, రోడర్ మార్క్, వాయిన్ గార్టెన్, ఫ్లోర్స్ అయిమ్, బెర్లిన్, కోబులెన్జ్, మహది ఆబాద్, పిన్నే బర్గ్.

అత్ఫాల్ విభాగంలో అగ్రశ్రేణి ఐదు ప్రాంతాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మొదటి స్థానంలో వేజ్ బాదన్, హెంబర్గ్, హెస్సేన్ సౌత్ ఈస్ట్, మన్ హాయిమ్, వెస్ట్ ఫాలెన్.

యుఎస్ ఏ (అమెరికా) లోని అగ్రశ్రేణి 10 జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మొదటి స్థానంలో నార్త్ వెర్జీనియా, మేరిలాండ్, లాస్ ఎంజిల్, షికాగో, సేయిటల్, సెలికాన్ వెల్లి, డల్లాస్, డెట్రాయిట్, సౌత్ వెర్జీనియా, జార్జియా కెరోలైనా.

అత్ఫాల్ నుండి విరాళాల సేకరణలో స్థానాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ప్రథమ స్థానంలో మేరిలాండ్, ఎల్‌బని, లాస్ ఎంజిల్, నార్త్ వర్జీనియా, సెట్టేల్, షికాగో, జార్జియా కొరోలీన, డెల్లాస్, ఓష్ కోష్, హూస్టేయిన్.

పాకిస్తాన్ స్థానాలకు సంబంధించి చూస్తే, మొత్తం స్థానాల పట్టికలో వారు 5వ స్థానాన్ని సాధించినప్పటికీ,అక్కడి కరెన్సీ విలువ పడిపోవడం మరియు అనేక సవాళ్లతో కూడిన పరిస్థితులు నెలకొని ఉన్నప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహంతో వారి త్యాగనిరతి స్థాయి అద్భుతంగా వృద్ధి చెందింది.

పాకిస్తాన్‌లోని అగ్రశ్రేణి జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

పాకిస్తాన్‌లో ప్రథమ స్థానంలో లాహెూర్, రెండవ స్థానంలో రబ్వా, మూడవ స్థానంలో కరాచి.

యువకుల చందా సేకరణలో జిల్లాల వారీగా స్థానాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ప్రథమ స్థానములో ఇస్లామాబాద్, ఫైసలాబాద్, రావల్ పిండి, గుజరాత్, సగ్రోదా, ఉమర్‌కోట్, ముల్తాన్, నార్వాల్ మీరాపూర్‌ఖాస్, డేరా ఘాజి ఖాన్.

అగ్రస్థానంలో నిలిచిన 10 జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ప్రథమ స్థానంలో ఇస్లామాబాద్, టౌన్ షిఫ్ లాహెూర్, డిఫెన్స్ లాహెూర్, దారుజ్జికర్ లాహెూర్, సిమన్ ఆబాద్ లాహెూర్, అల్లామా ఎక్బాల్ టౌన్ లాహెూర్, బైతుల్ ఫసీల్ లాహెూర్, మొఘుల్ పూర లాహెూర్, ముల్తాన్ నగరం, దిల్లిగేట్ లాహెూర్.

పాకిస్తాన్‌లో అత్ఫల్ నుండి విరాళాలు సేకరించడంలో అగ్రస్థానంలో ఉన్న జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: లాహోర్, రబ్వా మరియు కరాచీ.

జిల్లాల స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఇస్లామాబాద్, ఫైసలాబాద్, నరోవాల్, రావల్పిండి, ఉమర్‌కోట్, సర్గోధా, గుజరాత్, మీర్‌పూర్ ఖాస్, లయ్యా మరియు తోబా టెక్ సింగ్.

భారతదేశంలోని స్థానాల విషయానికొస్తే, అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

కేరళ, తమిళనాడు, జమ్మూ కాశ్మీర్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర మరియు ఉత్తర ప్రదేశ్.

భారతదేశంలోని టాప్ 10 జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

కోయంబత్తూర్, హైదరాబాద్, ఖాదియాన్, కాలికట్, మేళపాలయం, బెంగళూరు, మంజేరి, కోల్‌కతా, కెరాంగ్ మరియు కెరోలాయ్.

వసూళ్ల పరంగా ఆస్ట్రేలియాలోని జమాత్‌ల స్థానం ఈ క్రింది విధంగా ఉంది:

మెల్బోర్న్ లాంగ్ వారిన్, మార్స్‌డెన్ పార్క్, కాసిల్ హిల్, మెల్బోర్న్ బెర్విక్, మెల్బోర్న్ క్లైడ్, పెన్రిత్, పెర్త్, మెల్బోర్న్ వెస్ట్, లోగాన్ ఈస్ట్ మరియు మెల్బోర్న్ ఈస్ట్.

పెద్దల నుండి విరాళాలు సేకరించే మొదటి 10 జమాత్‌ల స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

మెల్బోర్న్ లాంగ్ వారిన్, మార్స్డెన్ పార్క్, కాసిల్ హిల్, మెల్బోర్న్ బెర్విక్, మెల్బోర్న్ క్లైడ్, పెన్రిత్, మెల్బోర్న్ ఈస్ట్, పెర్త్, మెల్బోర్న్ వెస్ట్ మరియు అడిలైడ్ వెస్ట్.

అత్ఫల్ నుండి విరాళాలు సేకరించే జమాత్‌ల స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: లోగాన్ ఈస్ట్, మెల్బోర్న్ లాంగ్‌వారిన్, అడిలైడ్ సౌత్, మెల్బోర్న్ వెస్ట్, లోగాన్ వెస్ట్, మెల్బోర్న్ బెర్విక్, కాసిల్ హిల్, పెర్త్, ప్లంప్టన్ మరియు పెన్రిత్.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



ఆర్థిక త్యాగం చేసిన వారందరిపైనా, వారి సంపదపైనా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన అసంఖ్యాకమైన ఆశీస్సులను కురిపించుగాకా!.

నేను జమాత్‌ల పేర్లన్నింటినీ చదివి వినిపించడానికి కారణం, జమాత్‌లు తమ స్థానాలను తెలుసు కోవాలనుకోవడమే. అందువల్ల, జమాత్ యొక్క అన్ని స్థానాలను చదివి వినిపించడం ఒక సంప్రదాయం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

"పిసినారితనం మరియు విశ్వాసం ఒకే హృదయంలో సహజీవనం చేయలేవని నేను గట్టిగా నమ్ముతున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను మనస్ఫూర్తిగా విశ్వసించే వ్యక్తి, తన సంపదను తన డబ్బు పెట్టెలో దాచడానికి మాత్రమే పరిమితం చేయడు, నిజానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క సమస్త నిధులను తన సొంతంగా భావిస్తాడు. కాంతిచే చీకటి ఎలా తొలగిపోతుందో, అలాగే వారి నుండి పిసినారితనం తొలగిపోతుంది."

(మజ్మూఅహ్-ఎ-ఇష్తిహారాత్, సంపుటి 3, పేజీ 324)

ఈ విధంగా, ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహం, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రజలపై తన అనుగ్రహాన్ని ఎలా కురిపిస్తూనే ఉన్నాడో మనం స్వయంగా చూస్తున్నాము. ఎందుకంటే సమస్త నిధులు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు చెందినవని వారికి తెలుసు.

ఒక హదీసులో ఇలా కూడా పేర్కొనబడింది, సమస్త నిధులు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు చెందినవి, మరియు ఆయన వాటిని పరలోకంలో ప్రసాదిస్తాడు, కానీ ఆయన వాటిని ఈ జీవితంలో కూడా ప్రసాదిస్తాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ విషయాన్ని పవిత్ర ఖురాన్‌లో కూడా ప్రస్తావించారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన ఆశీర్వాదాలను ఎలా కురిపిస్తూనే ఉన్నాడో చూసి ఎవరైనా ఆశ్చర్యపోతారు, మరియు నేను ఇంతకుముందు వివరించిన కొన్ని వృత్తాంతాల మాదిరిగానే ప్రజలు దీనిని స్వయంగా అనుభూతిని పొందుతున్నారు. మనం ఆర్థిక త్యాగాలు చేస్తూనే ఉన్నప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మన విశ్వాసాన్ని మరియు దృఢ విశ్వాసాన్ని కూడా వృద్ధి చేసేలా మనకు అనుగ్రహించుగాకా!. ఆమీన్.

## దారుస్సనత్ ఖాదియాన్‌లో ప్రవేశాలు: 2026-27

### (అహ్మదీయ విద్యార్థులు ఆసక్తిని చూపండి!. ప్రవేశాలు ప్రారంభమైనాయి)

హజ్రత్ ఖలీఫతుల్‌మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రత్యేక మార్గదర్శనం మరియు అనుమతితో 2010లో దారుస్సనత్ ఖాదియాన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అహ్మదీయ్య విద్యార్థులను నైపుణ్యులుగా తీర్చిదిద్దడం, టెక్నికల్ కోర్స్‌లను నేర్పించి వారికి జీవనోపాధిని కల్పించడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం. దారుస్సనత్ ఖాదియాన్ అనే ఈ శిక్షణ కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థ అయినా ఎన్‌ఎస్‌ఐసి డిల్లి మరియు ఐఎస్‌ఓ లో రిజిష్టర్ చేయబడింది. ఈ సంస్థ ద్వార ఒక సంవత్సర వ్యవధి కాలంలో ఈ క్రింది కోర్స్‌లను నేర్పించడం జరుగుతుంది.

1) కంప్యూటర్ అప్లికేషన్స్, 2) ప్లంబరింగ్, 3) ఎలక్ట్రీషన్,
4) మోటర్ వేహికల్ మెకానిక్, 5) డిజిల్ మెకానిక్, 6) వెల్డింద్,
7) ఏసి & రిఫ్రిజిరేటర్స్.

భారతదేశానికి చెందిన వివిధ ప్రాంతాల నుండి వచ్చే అహ్మదీ విద్యార్థుల కోసం హాస్టల్ మరియు భోజన వసతులు గలవు. హాస్టల్ మరియు భోజన వసతులు పూర్తిగా ఉచితం. కేవలం కోర్స్‌కు చెందిన బోర్డ్ ఫీజును మాత్రమే వాయిదాల రూపంలో చెల్లించవలసి ఉంటుంది. తమ స్కూల్ విద్యను పూర్తి స్థాయిలో అభ్యసించలేని మరియు 8వ లేదా 10వ తరగతి తరువాత టెక్నికల్ కోర్స్‌లు చేయాలనుకునే అహ్మదీ విద్యార్థులు ప్రవేశాల కోసం త్వరగా సంప్రదించగలరు. వీటికి తోడుగా అహ్మదీయ విద్యార్థులకు ధార్మిక శిక్షణ తరగతులు కూడ నిర్వహించ బడును. నూతన విద్యా సంవత్సరం 2026-27కు చెందిన ప్రవేశాలు ప్రారంభమైనాయి. తరగతులు 1వ తేది ఆగష్టు 2026 నుండి ప్రారంభం కానున్నాయి.

మిక్కిలి వివరాల కోసం క్రింద ఇవ్వబడిన ఈమేయిల్ ద్వారా సంప్రదింపులు జరపవచ్చును.

**darulsanaat.qadian@gmail.com**

9872725895 / 8604024043

(ప్రిన్సిపల్ దారుస్సనత్ ఖాదియాన్)

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:
**"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."**
(కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

## సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్‌లో డ్రైవర్ ఉద్యోగ ప్రకటన.

### నిబంధనలు:

(1) అభ్యర్థులు 18 సం॥లకు పైబడి, 40 సంవత్సరాలకు లోబడి ఉండవలెను.

(2) అభ్యర్థులు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడై ఉండవలెను.

(3) అభ్యర్థి వద్ద నాలుగు చక్రాల వాహనంను నడిపే పరిమితి కల్గిన డ్రైవింగ్ లైసెన్స్ ఉండవలెను.

(4) అభ్యర్థి ఏదేని ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థలో కనీసం 2 సంవత్సరాలు పని చేసిన అనుభవంను తప్పక కల్గి ఉండవలెను. మరియు అభ్యర్థి తన అభ్యర్థన పత్రముతో పాటు సంబంధిత సంస్థకు చెందిన అనుభవ సర్టిఫికెట్‌ను కూడ జతపర్చవలసి ఉంటుంది.

(5) అభ్యర్థి తన పుట్టిన తేది సర్టిఫికెట్‌ను సమర్పించవలసి ఉంటుంది.

(6) అభ్యర్థి లిఖిత పూర్వక మరియు మౌఖిక పరమైన పరీక్షలో ఉత్తీర్ణత సాధించవలసి ఉంటుంది.

(7) లిఖిత పూర్వక మరియు మౌఖిక పరమైన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు డ్రైవింగ్ పరీక్ష కూడ ఉంటుంది.

(8) అభ్యర్థి ఖాదియాన్‌లోని నూర్ ఆసుపత్రి నుండి ఆరోగ్య, ఉత్సాహ దృవీకరణ పత్రమును సమర్పించవలెను.

(9) ఎంపిక చేయబడిన అభ్యర్థికి ద్వితియ స్థాయి అలవెన్స్ మరియు ఇతర సౌకర్యములు కల్పించ బడును.

(10) ఎంపికైన అభ్యర్థి మొదటి 5 సంవత్సరాల వరకు తానే వసతి ఏర్పాటు చేసుకోవలెను.

(11) అభ్యర్థులు ఖాదియాన్‌కు చెందిన రాకపోకల ఖర్చులు తామే భరించవలసి ఉంటుంది.

నోట్: లిఖిత పరీక్ష, మౌఖిక పరీక్ష, డ్రైవింగ్ పరీక్షకు చెందిన తేదిలను సంబంధిత అభ్యర్థులకు తరువాత తెల్పడం జరుగుతుంది.

మిక్కిలి వివరాల కోసం సంప్రదించగలరు.
నజారత్ దీవాన్, సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్. 143516.
ఫోన్: 9682627592. 9888232530. కార్యాలయం:01872-501130
ఈ మేయిల్: **diwan@qadian.in**

## జమాఅత్ అహ్మదియ్య మహ్‌మూద బాద్ (ఒడిశా)లో వసియ్యత్ తరగతులు:

ఫిబ్రవరి 1వ తేదిన మహ్‌మూదబాద్‌లోని మస్జిద్ నాసరబాద్‌లో లో వసియ్యత్‌కు తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ తరగతులకు 53 మంది మూసీలు (వసియ్యత్ చేసినవారు) హాజరయ్యారు. ప్రాంతీయ నాయకులైన గౌ॥ షేక్ వసీమొద్దీన్ గారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కుద్రా మరియు నయాఘడ్ జిల్లాలకు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ గౌ॥ హలీం అహ్మద్ గారు తమ ఉపన్యాసంలో ఈ క్రింది అంశాల ప్రాధాన్యతను తెలిపరిచారు.

- అల్ వసియ్యత్ సంచిక దృష్ట్యా వసియ్యత్ వ్యవస్థ యొక్క ప్రాధాన్యత, మరియు లక్ష్యం.
- ఖిలాఫత్ వ్యవస్థ ఒక దైవ వ్యవస్థ.
- ఖుర్ఆన్ కరీంను నేర్పించడం మూసీల బాధ్యత.
- నేటి వరకు ఈ దైవ వ్యవస్థలో పాల్గొనని వారిని పాల్గొనేలా చేయడం.

పై అంశాలు మూసీలకు అర్థమయ్యేలా ఎంతో వివరముగా తెలియ జేయడమైనది. సుమారుగా రెండున్నర గంటల పాటు ఈ తరగుతుల కార్యక్రమం కొనసాగింది.

అల్లాహ్ తాలా ఇట్టి ప్రయత్నాలకు ఉత్తమ ఫలితాలను అందించుగాకా!. (ఆమీన్)

హలీం అహ్మద్, ముబల్లిఘ్ ఇంచార్జ్
జిల్లా కుద్రా మరియు నయాఘఢ్, ఒడిశా.

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.**
(మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu,***

(12వ పేజి తరువాత)

సయ్యద్‌నా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారు ఇలా సెలవిచ్చారు: "నాపై అవతరించిన మరియు అవతరిస్తున్న దేవుని వాక్కు (కలామ్) నా ఆధ్యాత్మిక తల్లి వంటిది, దాని నుండే నేను జన్మించాను. అది నాకు గతంలో లేని ఒక అస్తిత్వాన్ని, గతంలో లేని ఒక ఆత్మను ప్రసాదించింది. నేను ఒక శిశువులా దాని ఒడిలో పెరిగాను. అది నన్ను ప్రతి తప్పటడుగు నుండి ఆదుకుంది, ప్రతి పతనం నుండి కాపాడింది. ఆ వాక్కు ఒక దీపంలా నా ముందు నడిచింది, చివరికి నన్ను గమ్యస్థానానికి చేర్చింది."

(నుజూల్-ఉల్-మసీహ్)

మరియు వారు ఇలా అన్నారు: "(ఓ నా దేవా!) నీవే నా దేవుడివని నేను నిన్ను గుర్తిస్తున్నాను. అందుకే తల్లిని చూసిన చంటి బిడ్డ ఏ విధంగానైతే ఉత్సాహంతో ఎగిరి గంతేస్తాడో, నీ నామాన్ని వినగానే నా ఆత్మ కూడా అలాగే ఉప్పొంగుతుంది."

(తిర్యాఖ్-ఉల్-ఖులూబ్, రూహానీ ఖజాయిన్, పేజీ 15)

ప్రారంభం నుండి నీ నీడలోనే నా రోజులు గడిచాయి;
నీ ఒడిలోనే నేను పాలు తాగే పసిబిడ్డలా పెరిగాను.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బాల్యం, యవ్వనం మరియు వృద్ధాప్యం---వారి జీవితమంతా దైవ ప్రేమలో, అల్లాహ్ యొక్క ప్రత్యేక రక్షణలో గడిచింది. ఒక ఉల్లేఖనం ప్రకారం, వారు చాలా చిన్న వయస్సులో ఉన్నప్పుడు తన ఈడు అమ్మాయితో ఇలా అనేవారు: "ఓ భాగ్యహీనురాలా! దేవుడు నాకు నమాజును (ప్రార్థనను) ప్రసాదించాలని దుఆ (ప్రార్థన) చేయి."ఈ వాక్యం పైకి చిన్నదిగా అనిపించినా, చిన్నప్పటి నుండే వారిలో అలౌకిక రీతిలో ప్రవహిస్తున్న దైవ ప్రేమ తరంగాలను ఇది తెలియజేస్తుంది. తన సహజ సిద్ధమైన ఈ ప్రవృత్తిని హ్రజత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) గారు ఒక చోట ఇలా వర్ణించారు:"అల్-మస్జిదు మకానీ వస్-సాలిహూన ఇఖ్వానీ, వ జిక్రుల్లాహి మాలీ వ ఖల్కుల్లాహి అయాలీ."అంటే: "ప్రారంభం నుండే మసీదు నా నివాసం, పుణ్యాత్ములు నా సోదరులు, దైవస్మరణ నా సంపద మరియు దేవుని సృష్టి నా కుటుంబం."

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎక్కువ సమయం మసీదులోనే గడిపేవారు, అందుకే ప్రజలు వారిని "మసీతడ్" (మసీదులోనే ఉండే వ్యక్తి) అని పిలిచేవారు. వారి బాల్యంలో జరిగిన ఒక సంఘటన: ఒకసారి వారు గొప్ప వలీ (దైవమిత్రుడు) అయిన మౌల్వీ గులాం రసూల్ సాహెబ్ గారిని కలవడానికి వెళ్ళినప్పుడు, ఆ వృద్ధ మహాత్ముడు హ్రజత్ మసీహ్ మౌవూద్ గారిని చూసి, వారిపై చేయి వేసి నిమురుతూ ఇలా అన్నారు."ఈ కాలంలో ఎవరైనా ప్రవక్త ఉండి ఉంటే, ఈ బాలుడు ప్రవక్త పదవికి తగినవాడు."

(తారీఖ్-ఏ-అహ్మదీయత్, సంపుటం 1, పేజీ 53)

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పవిత్ర ముఖం నుండి బాల్యం నుండే ప్రవహించిన 'నూర్-ఏ-నుబువ్వత్' (ప్రవక్తృత్వ కాంతి) మరియు దైవ ప్రేమ యొక్క కాంతి ఇది. హ్రజత్ మసీహ్ మౌవూద్ గారి తండ్రిగారు ఆయన ఏదైనా ప్రాపంచిక ఉద్యోగం చేస్తే జీవితం హాయిగా గడుస్తుందని ఎంతో ఆశపడేవారు, దాని కోసం ఎంతో ప్రయత్నించారు. అటువంటి ఒక సందర్భంలో హ్రజత్ మసీహ్ మౌవూద్ గారు తన తండ్రికి ఇలా సమాధానమిచ్చారు: "నా ఉద్యోగం గురించి మీరు చింతించకండి, నేను ఎక్కడ ఉద్యోగంలో చేరాలో అక్కడ చేరిపోయాను."అంటే, నేను దేవుని సేవకుడిగా (నౌకరుగా) మారిపోయాను అని అర్థం.

హ్రజత్ అమ్మా జాన్ (రజిఅల్లాహు అన్హా) గారి ఉల్లేఖనం ప్రకారం, హ్రజత్ అక్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇంట్లో ఉన్నప్పుడు ఎక్కువగా 'సుబ్హానల్లాహి వ బిహమ్ దిహీ సుబ్హానల్లాహిల్ అజీమ్' అని జపిస్తూ ఉండేవారు. ఐదు పూటల నమాజులే కాకుండా, ఇష్రాక్ మరియు తహజ్జుద్ నమాజులను కూడా క్రమం తప్పకుండా ఆచరించేవారు.

(రోజానా అల్-ఫజల్ రబ్వా, 27 జూన్ 1998)

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

## నజారత్ తాలీమ్ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలలో టీచర్ల ప్రకటన:

ఖాదియాన్‌లో ఉన్నటు వంటి పాఠశాలలో జేబిటి స్థాయికి చెందిన కొన్ని ఖాళీలను పూరించడం జరుగుతుంది. పంజాబి, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ సబ్జెక్ట్‌లలో అర్హతతో పాటు అనుభవం గల మరియు సేవా దృక్పథం కల్గిన అభ్యర్థులు నజారత్ దీవాన్ ఖాదియాన్ నుండి దరఖాస్తులను సేకరించి, వాటిని పూరించి జమా చేయగలరు.

**ఖాళీల వివరాలు ఈ విధముగా ఉన్నాయి:**

(1) టి.జి.టి (ట్రేయినిడ్ గ్రాడ్యుయేట్ జనరల్ లైన్ టీచర్. / జే.బి.టి (జూనియర్ బేసిక్ టీచర్ ) ఉపాధ్యాయురాలు. (మహిళ)

అర్హత: 55% మార్కులతో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత మరియు బి.ఎడ్ తో పాటు ఏదేని ప్రభుత్వ ఆమోదిత విద్య సంస్థలో కనీసం 3 సంవత్సరాల పాటు పని చేసిన అనుభవం కల్గినవారు. (పోస్ట్ గ్రాడ్యుయేట్ వారికి ప్రాధన్యత ఇవ్వబడును)

(2) కంప్యూటర్ టీచర్. (పురుషుడు)

అర్హత: 55% మార్కులతో గ్రాడ్యుయేషన్ (బి.సి.ఏ) లో ఉత్తీర్ణతతో పాటు ఏదేని ప్రభుత్వ ఆమోదిత విద్య సంస్థలో కనీసం 3 సంవత్సరాల పాటు పని చేసిన అనుభవం కల్గినవారు. (పోస్ట్ గ్రాడ్యుయేట్ వారికి ప్రాధన్యత ఇవ్వబడును)

(3) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. (పురుషుడు)

అర్హత: 55% మార్కులతో గ్రాడ్యుయేషన్ (బి.పి.ఎడ్) లో ఉత్తీర్ణతతో పాటు ఏదేని ప్రభుత్వ ఆమోదిత విద్య సంస్థలో కనీసం 3 సంవత్సరాల పాటు పని చేసిన అనుభవం కల్గినవారు.

**నిబంధనలు:**

(1) టెట్ లేదా సి టెట్ అర్హత కల్గిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

(2) యు.జి.సి ద్వారా జారి చేయబడిన సర్టిఫికెట్స్‌ను మాత్రమే ఆమోదించడం జరుగుతుంది.

(3) అభ్యర్థుల వయస్సు కనీసం 20 సంవత్సరాలకు తగ్గకుండా మరియు 40 సంవత్సరాలకు పైబడి ఉండరాదు. తప్పని పరిస్థితిలో మాత్రమే వయస్సు సడలింపును గూర్చి ఆలోచించబడును.

(4) కేంద్రియా సెలక్షన్ కమిటి సభ్యులు నిర్వహించే లిఖిత పూర్వక, మౌఖిక పరమైన పరీక్షలో ఉత్తీర్ణులైన మరియు నూర్ ఆసుపత్రి వారిచే దృవీకరించబడిన ఆరోగ్య సర్టిఫికెట్స్ కల్గిన అభ్యర్థులనే పరిగణలోకి తీసుకడం జరుగుతుంది.

(5) ఎంపికైన అభ్యర్థులు ఖాదియాన్‌లో తన నివాస ఏర్పాట్లను తానుగా చూసుకోవలెను.

(6) పరీక్షలు మరియు ఇంటర్వ్యూల క్రమంలో ఖాదియాన్‌కు జరిగే రవాణ ఖర్చులను అభ్యర్థులే స్వయముగా భరించాలి.

(7) పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ తేదిని తరువాత తెలియ జేయబడును.

(8) దరఖాస్తు ఫారంను సంబంధిత శాఖ నుండి, శాఖ యొక్క క్రింద తెల్పిన చిరునామ లేదా ఈ మేయిల్ ద్వారా పొందవచ్చును.

(9) దరఖాస్తు ఫారంలు అర్హత మరియు అనుభవపు పత్రాల కాపీలు స్వీయ ఆమోదంతో ఈ ప్రకటన వెలువడిన రెండు మాసాలలోపు నజారత్ దీవాన్ కార్యాలయంనకు చేరుకునేలా చూడవలెను.

(10) ఆలవెన్స్ మరియు ఇతర విషయాలను గూర్చి తెలుసుకోవడం కోసం అభ్యర్థులు క్రింద ఇవ్వబడిన ఈ మేయిల్ మరియు ఫోన్ నెంబర్స్ ద్వారా కార్యాలయ సమయంలో సంప్రదింపులు జరుపగలరు.

మిక్కిలి వివరాల కోసం సంప్రదించగలరు.
నజారత్ దీవాన్, సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్. 143516.
ఫోన్: 9682627592. 9888232530. కార్యాలయం:01872-501130
ఈ మేయిల్: **diwan@qadian.in**


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 30 - APR 2026, Issue No - 18 .

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

మసీహ్ మౌవూద్ జీవిత చరిత్ర.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవ ప్రేమ:

ప్రవక్తలకు (అంబియా అలైహిముస్సలాం) అల్లాహ్ పట్ల ఉండే ప్రేమ మరియు అనురాగం ఎంత గాఢమైనదంటే, దానిని పూర్తిగా వర్ణించడం కష్టం మాత్రమే కాదు, అసాధ్యం కూడా. ప్రవక్తల హృదయాలలో పొంగిపొర్లే ఆ దైవ ప్రేమ మహాసముద్రాన్ని ఏ కలం మాత్రం కాగితంపై ఉంచగలదు? వారి ప్రతి కదలిక, వారి ప్రతి నిశ్చలత, వారి కూర్చున్నా, నిలబడ్డా సమస్తం అల్లాహ్ ఆజ్ఞకు లోబడి ఉంటాయి. వారి రోమరోమం అల్లాహ్ ప్రేమలో మరియు ఆయన ఇష్క్‌లో మునిగిపోయి ఉంటుంది.

అల్లాహ్ పట్ల ప్రేమలో హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా వారు ప్రవక్తలందరి కంటే అగ్రగణ్యులు. అల్లాహ్ యొక్క మహిమ మరియు ఆయన ఉనికి గురించిన ఆలోచనే ఎల్లప్పుడూ వారి హృదయంపై, మెదడుపై ఆధిపత్యం వహించేది. ముహమ్మద్ ప్రవక్త వారు దైవ ప్రేమలో ఎంతటి పరిపూర్ణతను చేరుకున్నారంటే, అల్లాహ్ స్వయంగా పవిత్ర ఖురాన్‌లో వారి చేతను తన చేతగా ప్రకటిస్తూ ఇలా సెలవిచ్చాడు: "మా రమైత ఇజ్ రమైత వలాకిన్నల్లాహ రమా."అంటే, "ఓ ముహమ్మద్! నీవు శత్రువుల వైపు విసిరిన ఆ గులకరాళ్ల పిడికిలిని నీవు విసరలేదు, అల్లాహ్ విసిరాడు." అల్లాహ్ యొక్క మరొక ఆజ్ఞ ఇలా ఉంది: "ఖుల్ ఇన్ కుంతుమ్ తుహిబ్బునల్లాహ ఫత్తబివూనీ యుహ్ బిబ్ కుముల్లాహ్."అంటే, "ఓ ముహమ్మద్! లోకానికి ఇలా చాటి చెప్పు: ఒకవేళ మీరు అల్లాహ్‌ను ప్రేమించాలనుకుంటే, నన్ను అనుసరించండి, అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు."

ఈ దైవిక ఆజ్ఞను పాటిస్తూ, అల్లాహ్ ప్రేమను మరియు ఆయన ప్రసన్నతను పొందే నిమిత్తం, హజ్రత్ మీర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారు తన యజమాని మరియు నాయకుడైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా వారిని ఎంత పరిపూర్ణంగా అనుసరించారంటే.. ఆ బరకత్ (శుభం) వల్ల అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) గారిని తన ప్రియమైన మరియు సామీప్యత గల దాసుడిగా చేసుకుని, 'మసీహ్ మౌవూద్ మరియు ఇమామ్ మెహదీ' అనే అత్యున్నత పదవిలో నియమించాడు.

అల్లాహ్ స్వయంగా తన ప్రేమకు సాక్ష్యమిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ గారికి ఇలా దైవవాణి చేశాడు:"యా అహ్మదు బారకల్లాహు ఫీక. మా రమైత ఇజ్ రమైత వలాకిన్నల్లాహ రమా. అంత వజీహున్ ఫీ హజ్రతీ-ఇఖ్తర్తుక లినఫ్సీ-అంత మురాదీ వ మయీ-హిబ్బుల్లాహ్-ఖలీలుల్లాహ్-అసదుల్లాహ్-అంత మిన్నీ బి మంజలతిన్ లా యలముహల్ ఖల్ఖు."అంటే: "ఓ అహ్మద్! దేవుడు నిన్ను ఆశీర్వదించాడు. నీవు దేనినైతే విసిరావు (ప్రయోగించావు), అది నీవు విసరలేదు, దేవుడే విసిరాడు. నీవు నా సన్నిధిలో గొప్ప గౌరవం మరియు హోదా కలవాడివి. నిన్ను నేను నా కొరకు ఎంచుకున్నాను. నీవే నా కోరికవు మరియు నాతో ఉన్నావు. నీవు అల్లాహ్ యొక్క ప్రియతముడివి, అల్లాహ్ యొక్క మిత్రుడివి మరియు అల్లాహ్ యొక్క సింహానివి. నా దృష్టిలో నీకు ఎంతటి ఉన్నత స్థానం ఉందంటే, లోకం దానిని ఎరుగదు" అని అల్లాహ్ సెలవిస్తున్నాడు.

సయ్యద్‌నా హజ్రత్ అక్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారు ఇలా సెలవిచ్చారు: "దేవుని దర్శింపజేసే అద్దం నేనే. ఎవరైతే నా వద్దకు వస్తారో మరియు నన్ను అంగీకరిస్తారో, వారు ఆ దేవుని కొత్తగా (మరోసారి) దర్శిస్తారు."
(నుజూల్-ఉల్-మసీహ్, రూహానీ ఖజాయిన్, సంపుటం 18, పేజీ 462-463)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అత్యంత ముఖ్యమైన కార్యం ఏమిటంటే, మీరు ప్రపంచానికి 'సజీవ దేవుని' ముఖాన్ని చూపించారు మరియు సజీవ దేవునితో కలిపారు. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) గారికి దైవవాణి (ఇల్హామ్) ద్వారా "మజహరుల్ హయ్యి వ మజహరుల్ హఖ్"అనే బిరుదులను ప్రసాదించాడు. అంటే "సజీవ దేవుని ప్రతిరూపం మరియు సత్యదేవుని ప్రతిరూపం."

నేడు ఇస్లాంలోని అన్ని వర్గాలు మరియు అన్ని మతాలు దేవుని గురించి ఒకే విధమైన కల్పనను కలిగి ఉన్నాయి. అంటే ఆయన వినగలడు కానీ మాట్లాడలేడు అని. ఇప్పుడు అల్లాహ్ తాలా వహీ (దివ్యజ్ఞానం) మరియు ఇల్హామ్ ద్వారా తన మహిమను ప్రకటించలేదని, తన ఉనికిని చూపలేదని, వహీ మరియు ఇల్హామ్ తలుపులు మూసివేయబడ్డాయని వారు భావిస్తున్నారు. (అందుకే కవి ఇలా అన్నారు): చూడకుండానే ఆ అందమైన ముఖంపై మనసు ఎలా పడుతుంది? కేవలం ఊహాజనిత విగ్రహంతో హృదయం ఏ విధంగా ప్రేమలో పడుతుంది?దర్శనం లభించకపోయినా, కనీసం మాటలైనా వినిపించాలి,ప్రియుని అందచందాల ఆనవాళ్లయినా కనిపించాలి. కాబట్టి, ఈ రోజు ఎవరైనా అల్లాహ్ యొక్క నిజమైన ప్రేమను, సామీప్యతను మరియు సంపూర్ణ జ్ఞానాన్ని (మారిఫత్) పొందాలని ఆశిస్తే.. అల్లాహ్ యొక్క సహాయాన్ని, అద్భుతాలను, తాజా సూచనలను మరియు సజీవ దేవుడిని చూడాలని కోరుకుంటే.. అది కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) గారితో అనుబంధం కలిగి ఉండటం ద్వారా, వారి బైఅత్ (శిష్యరికం) తీసుకోవడం ద్వారా మరియు విశ్వనాయకుడు, సృష్టి గర్వకారణమైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా వారి బానిసత్వంలోకి రావడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

ఆ దేవుడు ఇప్పటికీ తాను కోరుకున్న వారిని 'కలీమ్' (మాట్లాడేవాడు) గా చేస్తాడు,ఆయన ఇప్పటికీ తాను ప్రేమించే వారితో మాట్లాడుతాడు.

హజ్రత్ మున్షీ జాఫర్ అహ్మద్ సాహెబ్ కపుర్తల్వీ (రజిఅల్లాహు అన్హు) ఇలా వివరిస్తున్నారు: "కలకత్తాకు చెందిన ఒక నాస్తిక మెజిస్ట్రేట్ ఖాదియాన్ వచ్చారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) సన్నిధికి హాజరై ఇలా విన్నవించారు: 'నాకు దేవునిపై నమ్మకం లేదు, విన్న మాటలను నేను నమ్మను. మీరు నాకు దేవుడిని చూపగలరా?'... అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) దేవుని ఉనికిపై ప్రసంగించారు. ఆ ప్రసంగం శ్రోతలపై ఎంతటి ప్రభావం చూపిందంటే, అక్కడ ఒక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది."ఆ మెజిస్ట్రేట్ వెంటనే తన వాహనాన్ని (యక్కా) పిలిపించుకుని బయలుదేరారు. హజ్రత్ హకీమ్ మౌలానా నూరుద్దీన్ సాహెబ్ (రజిఅల్లాహు అన్హు) ఆ మెజిస్ట్రేట్‌తో "మీరు ఇంత త్వరగా ఎందుకు వెళ్తున్నారు?" అని అడిగారు. దానికి ఆయన ఇలా సమాధానమిచ్చారు:

"నేను అహ్మదీగా మారాలనే ఉద్దేశంతో రాలేదు. కానీ నాకు పూర్తి నమ్మకం కలిగింది, ఒకవేళ నేను ఈ రాత్రి ఇక్కడ ఉంటే, రేపు ఉదయానికల్లా నేను అహ్మదీగా మారాల్సి వస్తుంది. దేవునిపై నాకు ఎంతటి నమ్మకం కలిగిందంటే,నేను ఆయనను నా కళ్లతో చూసినంత పని అయ్యింది. నాకు భార్యాపిల్లలు ఉన్నారు, వారితో సంప్రదిస్తాను. వారు అంగీకరిస్తే మళ్ళీ వస్తాను."
(అస్ హాబే అహ్మద్, సంపుటం 4, పేజీ 113-114)

అనగా ఎవరైతే మట్టిలో కలిసిపోతారో (తమను తాము తగ్గించుకుంటారో), వారికే ఆ ఆప్తమిత్రుడు (దైవం) దొరుకుతాడు; ఓ పరీక్షించేవాడా! ఈ మార్గాన్ని (చిట్కాను) కూడా ఒకసారి ప్రయత్నించి చూడు.

దైవ ప్రవక్తలు అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక పర్యవేక్షణలో పెరుగుతారు. అల్లాహ్ స్వయంగా వారి బాధ్యతను స్వీకరిస్తాడు మరియు తన ప్రేమను వారిలో నింపుతాడు. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని ఉద్దేశించి దైవవాణి (ఇల్హామ్) ద్వారా ఇలా సెలవిచ్చాడు:
"నఫఖ్తు ఫీక మిల్లదున్నీ రూహస్ సిద్ధి వ అల్ ఖైతు అలైక మహబ్బతమ్ మిన్నీ వలి తున్సఅ అలా ఐనీ, కజర్ ఇన్ అఖ్రజ షత్ అహూ ఫస్తగ్లజ ఫస్తవా అలా సూఖిహీ."అంటే: "ఓ అహ్మద్! నేను నీలో సత్యం అనే ఆత్మను ఊదాను, నా ప్రేమను నీలో నింపాను. నీవు నా కళ్ల ముందే పెరిగావు. నీవు ఒక విత్తనం వంటి వాడివి, అది మొదట మొలకను ఇచ్చి, తర్వాత బలంగా మారి, చివరికి తన కాండంపై తాను నిలబడింది." (తజ్కిరా, పేజీ 80) (11వ పేజీలో చదువవము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz